32.31

సమాలోచన



జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక

వ్యవస్థాపకులు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి.

సంపుటము 13 | రాజమహేంద్రవరము 16-8-1990, 1-9-1990 | సంచికలు 20, 21

—* ఈ సంచికలో *—

1. తాళపత్రాలలో జీవిస్తున్న వెలుగుచూడని తెలుగుసేత
"కృష్ణకర్ణామృతం" 1- 3
2. ప్రాచీన సాహిత్యామృతం :-
రామరాజభూషణుడు – ఒక సామాన్య పరిచయం 4- 5
3. అడవి [కవిత] 6
4. సౌభాగ్యగారి "సింహావలోకనం" [గ్రంథ విమర్శ] 7
5. భరతమాత [కవిత] 7
6. మహాకవి శ్రీ బులుసు వేంకటేశ్వరులు 8-11
7. ప్రసిద్ధ ద్రావిడభాషల్లో తద్భవాలు – ధ్వనిసూత్రాలు 11-12
8. వేమన కబీరుల భావసామ్యాలు 12-16
9. నన్నయభట్టారకుని "భారత సూక్తిరత్నములు" 17

రాబోవుసంచికలో:-1) భాగ్యనగర చరిత్రకు కమనీయ ప్రణయరూపకల్పన భాగమతి 2) పోతన భక్తితత్త్వము-పరిశీలన ఏప్రిల్
1, 16 తేదీలలో ప్రచురింపబడును

విడి ప్రతి 0_60 పై. 6 మాసములకు రు. 6_50 సంవత్సర చందా రు. 12_00

సంపాదకుని మాట

సాహిత్యం సమాజానికి ప్రాణం వంటిది. ఉత్తమ సాహిత్యం సమకాలీన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుంది. కాలానుగుణంగా సాహిత్య ప్రక్రియలలో మార్పు లెన్ని వచ్చినా ప్రతీ దానికి ఏదో ఒక ఆధారం ఉంటూనే ఉంటుంది. సాహిత్యసృష్టి చేసేవారెంత ముఖ్యమో దాని ప్రోత్సాహకులు కూడా అంతే ముఖ్యం. రాజులు, రాజ్యాలు పోయినా సాహిత్య బంధువులకు ఇంకా పూర్తిగా కఱవు రాలేదు. అట్టడుగు చీకట్లోనుంచి, ఆకలిలోనుంచి, రాగద్వేషాల నుంచి, సుఖదుఃఖాలలోనుంచి, తుదకు బాధలలోనుంచి కూడా సాహిత్యం ఆవిర్భవిస్తూనే ఉంటుంది. అన్నం లేకపోయినా చేతిలో ఉన్న కొద్ది పైసలతో మంచి పుస్తకం కొనాలనుకునేవాళ్ళు తమ ప్రాభవం నశించినా, లేదనకుండా సాహిత్య సృష్టికి ప్రోత్సాహమిచ్చి ధన్యతనొందినవాళ్ళు కూడా మనకి ఉన్నారు.

అలాంటి మహానుభావుల్ని స్మరిస్తూ మంచిదనుకున్న చిన్నపత్రికనైనా కలకాలం జీవింపచెయ్యాలనే తపన చూపుతున్న సహృదయులందరికీ సహస్రవందనాలు అర్పించుకొంటున్నాము.

— సంపాదకుడు

❋ గమనిక ❋

అన్నింటి ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ రోజుల్లో పత్రికానిర్వహణ ఎంత కష్టమో ఎవరికీ తెలియందికాదు. అందువల్ల 1-1-1991 నుంచి సమాలోచన సంవత్సరచందా 20 రూపాయలు. విడి ప్రతి వెల 2 రూపాయలు. సహృదయులైన పాఠకులందరూ సహకరించ కోరిక.

★ సమాలోచన ★

* జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక *

వ్యవస్థాపక సంపాదకులు : విద్వాన్ ఖులుసు సీతారామశాస్త్రి
Retired Telugu Lecturer, V. T. J. College, Rajahmundry.

1. తాళపత్రాలలో జీవిస్తున్న వెలుగు చూడని తెలుగుసేత కృష్ణకర్ణామృతం

—శ్రీ వైద్యం వేంకటేశ్వరాచార్యులు

శ్రీకృష్ణకర్ణామృతాన్ని లీలాశుకుడు సంస్కృతంలో రచించినాడు. సుప్రసిద్ధమైన 'చింతామణి' నాటకంలోని బిల్వమంగళుడు మార్పుచెందిన తర్వాత లీలాశుకుడుగా వ్యవహరింపబడి శ్రీకృష్ణ కర్ణామృతాన్ని రచించినాడని ప్రతీతి. లీలాశుకుడి కాలం విషయంలో పండితులందు అభిప్రాయ భేదాలున్నాయి. అయితే అతడు 15 వ శతాబ్దానికి ఈవలివాడు మాత్రం కాదని పండితులందరూ ఒప్పుకుంటున్నారు. లీలాశుకుడు తెలుగు వాడని పలువురు పరిశోధకులు అంగీకరిస్తున్నారు. నవనీతచోరుడగు కృష్ణకిశోరుడి శైశవలీలలు శ్రీకృష్ణకర్ణామృతంలో శృంగార రసాత్మకంగా భక్తిభావభరితంగా వర్ణింపబడినవి. యావద్భారతంలోనూ ప్రాశస్త్యప్రాచుర్యాలను పొందిన హృద్యమైన కావ్యం శ్రీకృష్ణకర్ణామృతం.

శ్రీకృష్ణకర్ణామృతాన్ని తెనిగించిన ప్రాచీనకవి వెలగపూడి వెంగయామాత్యుడు. (16 వ శతాబ్దం). ఈ తెలుగుసేత ముద్రితమై వెలుగులోకి వచ్చింది కూడ. వెలగపూడి వారి తెలుగుసేత మూడు ఆశ్వాసాలలో శార్దూలం, మత్తేభ, ఉత్పలమాల, చంపకమాల పద్యాలలో సాగినది. వెలగపూడివారి ఆంధ్రీకృత పద్యాలను 17వ శతాబ్దం ఉత్తరార్ధంలో ఉండిన మహిమల్పూరి వేంకటకృష్ణుడు ప్రౌఢమైన వచనకావ్యంగా సంతరించినాడు (చూడు: దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయము - కర్త : నిడుదవోలు వేంకటరావు).

శ్రీకృష్ణకర్ణామృతానికిగల మరొక తెనుగుసేత అపూర్వం పద్యగా తాళపత్ర - కాగిత లిఖితప్రతులలో జీవిస్తూ అముద్రితంగా ఉంది. దానికర్త పురుషోత్తమకవి. పురుషోత్తమ కవినిగురించి అతని తెనుగుసేత కృష్ణకర్ణామృతాన్ని గురించి కవి చరిత్రకారులు, వాఙ్మయ చరిత్రకారులు ఇది వరకెవ్వరూ తెలుపలేదు. మరుగుపడిన పురుషోత్తమ కవినిగురించి అతని తెనుగుసేత కృష్ణకర్ణామృతాన్ని గురించి సంక్షిప్తంగా తెలియజేయటమే ప్రస్తుత వ్యాస ముఖ్యోద్దేశ్యం.

కవివంశాదికం : పురుషోత్తమకవి పద్మనాయక కులజుడు, ధరణీపతిరావు వంశీయుడు. ఈకవి వంశవృక్షమిట్లున్నది -

గురువారాయడు
భార్య – కృష్ణమ్మ
లింగనవీరుడు
భార్య - చంద్రమ్మ
మాదన్న
భార్య - బుచ్చమ్మ
(పేరు తెలియదు)
భార్య - అప్పాంబ
పురుషోత్తమ కవి
(కృష్ణకర్ణామృత ఆంధ్రీకరణకర్త)

పై వంశవృక్షంలో గురువారాయని భార్యయగు కృష్ణమ్మ బోయినపల్లి వేంకటవిభుని కూతురు. గురువారాయడు పురుషోత్తమకవి తాతకు తాత. పురుషోత్తమకవి తండ్రిపేరు తెలియటంలేదు, అయితే పురుషోత్తమకవి తన తండ్రిని దామోదరభక్తునిగా చండధార్మికునిగా ధీమంతునిగా పేర్కొన్నాడు. పురుషోత్తమకవి తల్లి పేరు అప్పాంబ.

గురువు : అహోబల పీఠాధిపతియగు పరాంకుశయతీంద్రులవారు పురుషోత్తమకవికి గురువర్యులు.

పైన పేర్కొన్న వంశం మరియు గురువు వివరాలు పురుషోత్తమకవి తన కృష్ణకర్ణామృతం తెనుగుసేత అవతారిక పద్యాల్లో తెలిపినాడు.

కవి కాలం: కొందరు కవులు తమ కృతిరచనా కాలాన్ని తమ గ్రంథాలలో పేర్కొందురు. పురుషోత్తమకవి అలా చేయక పోవటంచే ఇతరత్ర ఆధారాలవల్ల కవి కాలాన్ని నిర్ణయించవలసి ఉన్నది. అహోబిల క్షేత్రాధిపతులుగా వివిధకాలాలలో వరాంకుశ యతీంద్ర నాములు ఉన్నారు. వారిలో పురుషోత్తమకవి ఎవరికి శిష్యుడో నిర్ణయిస్తే పురుషోత్తమకవి కాలం తెలుస్తుంది. పురుషోత్తమకవి తాతకు తాతఅయినగురువారాయని భార్య బోయినపల్లి వేంకట విభుని కూతురు. బోయినపల్లి వారి వంశంలో కుమారవేంకటపతిరాయల కాలం 17వ శతాబ్దం మధ్య భాగం. గురువారాయని భార్యయగు కృష్ణమ్మకు — తండ్రియగు వేంకటవిభుడు, కుమార వేంకట విభునికి ఎన్నితరముల పూర్వుడో తెలిస్తే స్థూలముగా పురుషోత్తమ కవి కాలాన్ని నిర్ణయించవచ్చును. ఈ కవి కృష్ణకర్ణామృతం తెనుగుసేతకు లభిస్తున్న లిఖిత ప్రతులనుబట్టి ఇతడు 18వ శతాబ్దానికి తరువాతివాడు కాదని తెలుస్తున్నది. సరియైన ఆధారాలు లభించేవరకు ఇతడు 17వ శతాబ్దంవాడో 18వ శతాబ్దంవాడో అయి ఉంటాడని భావించటం సమంజసం.

కవి స్థలం: వనపర్తి సమీపానగల (నేటి మహబూబ్‌నగర్ జిల్లాలోగల) పానగంటి దుర్గాధిపతులగు బోయినపల్లి వంశీయులకు పురుషోత్తమకవి పూర్వీకులకు దగ్గరి సంబంధం కలదు. ఇంతకు మినహా ప్రస్తుతానికి పురుషోత్తమకవి స్థలాన్ని నిర్ణయించే ఆధారాలు లభించలేదు.

పానుగంటి దుర్గాధిపతియగు బోయినపల్లి కుమార వేంకటపతిరాయలు (17వ శతాబ్దం మధ్యభాగం) 'ద్రౌపదీకల్యాణం' అనే ప్రబంధాన్ని రచించినాడు (అముద్రితం - తాళపత్ర ప్రతి, నెం: 475 - ఓరియంటల్ లైబ్రరి - హైదరాబాదు). ఆతడి గురువగు కోరవెల్లి నృసింహకవి (తరిగొప్పుల మల్లన్న మనుమనికి మనుమడు) అహోబిలంలో వెలసిన నృసింహస్వామికి అంకితంగా 'సావర్ణకాఖ్యానము' అనే కావ్యాన్ని రచించినట్లు శ్రీ దతియారం రామకృష్ణశర్మగారు తెలియజేసినారు. ఈ రెండు గ్రంథాలలో బోయినపల్లి వారి వంశాది వివరాలు వర్ణించబడినవి. బోయినపల్లి వారు పురుషోత్తమకవి పూర్వీకులకు వియ్యాలవారు. కనుక పురుషోత్తమకవి పూర్వుల వృత్తాంతాన్ని గురించి ఆ గ్రంథాలలోని వంశవర్ణనంలో ఏమైనా ప్రస్తావించబడినదేమో! గవేషణ తత్పరులగు పరిశోధకులకు కొంతైనా ఉపయుక్తంగా ఉంటుందని పై అంశాలు పేర్కొనడమైనది.

ప్రస్తుతానికి పురుషోత్తమకవిని గురించి తెలిసిన సమాచారమింతే. ఇక అతని తెనుగుసేత కృష్ణకర్ణామృతాన్ని గురించి తెలుసుకుందాం.

లిఖితప్రతులవివరాలు: పురుషోత్తమకవి ఆంధ్రీకృత కృష్ణకర్ణామృతానికి తెలిసినంతలో మూడు లిఖిత ప్రతులున్నాయి. వాటి వివరాలివి—

(1) శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ — తిరుపతి — లైబ్రరిలో నెం: [illegible] గల తాళపత్రప్రతి. సమగ్రము. (ఈ వివరాలు ఈ గ్రంథాలయం వారు 1958 లో ప్రచురించిన An Alphabetical Index of Sanscrit, Telugu & Tamil Manuscripts నుండి గ్రహించబడినవి.)

(2) గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరి - మద్రాసులో R. No. 578 గల కాగితపు లిఖితప్రతి. సమగ్రము. వ్రాత చక్కనిది కాదు. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. ఈ లిఖిత ప్రతిమాతృక శా.శ. 1766 (క్రీ.శ. 1844) లో వ్రాయబడినది. (ఈ వివరాలు ఈ గ్రంథాలయంవారు 1941 లో ప్రచురించిన డిస్క్రిప్టివ్ కేటలాగునుండి గ్రహించబడినవి.)

(3) ఈ వ్యాసకర్త వద్దగల తాళపత్ర ప్రతి. ఇందులో వ్రాతగల తాటాకులు 45. ప్రతి పత్రం దాదాపు $46\frac{1}{3}$ సెం॥ మీ. ల పొడవు $3\frac{1}{3}$ సెం. మీ. ల వెడల్పు కలిగి ఉన్నది. ప్రతి ఆకులో ఇరువైపుల కలిపి 15 లేక 16 పంక్తులు వ్రాయబడినవి. వ్రాత స్పష్టము. ప్రతి సమగ్రమే అయినా అక్కడక్కడా శైథిల్యం కలదు. ఈ ప్రతిలో లీలాశుకుని సంస్కృతమూల శ్లోకం—దానితర్వాత వెలగపూడివారి ఆంధ్రానువాదపద్యం — దాని తర్వాత పురుషోత్తమకవి ఆంధ్రానువాద పద్యం — ఇలా వరుసగా వ్రాయబడినవి. ప్రస్తుత వ్యాసరచనకు ప్రేరకమూ ఆధారమూ అయిన ప్రతి ఇదే.

పురుషోత్తమకవి ఆంధ్రీకృత కృష్ణకర్ణామృతం: వెలగపూడి వెంగన్న కృష్ణకర్ణామృతాన్ని సుప్రసిద్ధ వృత్తాలలో ఆంధ్రీకరించగా — పురుషోత్తమకవి కేవలం కందపద్యాలలోనే ఆంధ్రీకరించినాడు. ఆంధ్రీకరణ పద్యాలు మూడువందలకుపైగా ఉన్నాయి. అవి మూడు ఆశ్వాసాలలో చెప్పబడినవి.

లీలాశుకుని శ్లోకాలు వాటికి పురుషోత్తమకవి అనువాద పద్యాలు మచ్చుకు కొన్ని—

శ్లో॥ చింతామణిర్జయతి సోమగిరిర్గురుర్మే
శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపింఛమౌళిః
యత్పాదకల్పతరు పల్లవ శేఖరేషు
లీలాస్వయంవర రసం లభతే జయశ్రీః.

అనే మొదటి శ్లోకానికి తెనుగుసేత ఇట్లు కలదు.

క॥ శ్రీ [illegible] చిం
తామణి సోమగిరి[illegible] త

తోర్కొమలవర సురతరుదళ
ధామ శిరస్కులను తెండు ధర గెల్చు
విరుల్

మూలములోగల "జయశ్రీః" తెనిగింపులో "గెల్చువిరుల్" అని వచ్చుగా అమరినదై నది.

శ్లో॥ కరుణారుణ కరుణామయ విపులాయ
తనయుం
కమలాకుచ కలశీభర విపులీకృత పులకం
మురళీరవ తరళీకృత మునిమాన సనళినం
మమ [illegible] మధురాధరమమృతం

కం పైశ్లోకానికి తెనిగింపు చూద్దాం-

కం॥ [illegible] వతంసినిగ,
[illegible]
[illegible]
[illegible]
దమక మురళియూదు కృష్ణుడు [illegible]
మదిలోన్.

శ్లో॥ నిఖిల భువనలక్ష్మీ నిత్యలీలాస్పదాభ్యాం
[illegible] గర్వసర్వ [illegible]
[illegible]
[illegible]
[illegible] చేతః
కృష్ణ [illegible].

పై శ్లోకానికి ఈ క్రింది తెనిగింపు బమ్మెరవారి కందాలను తలంపునకు తెస్తుంది-

కం. శరణాగత రక్షణములు,
వరసిజభవ గర్వహరణ [illegible],
జగదు
ద్ధరణ రమాధరణంబులు,
హరి చరణములే [illegible]
[illegible].

[illegible] వాదం [illegible] శ్లోకాల అనువాదంలో [illegible] [illegible] ~

శ్లో॥ [illegible]
వక్షఃస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం
కరే కంకణం
సర్వాంగే హరిచందనంచ కలయన్
కంఠేచ ముక్తావళిః
గోపస్త్రీ పరివేష్టితో [illegible]
గోపాల చూడామణిః

[illegible] శార్దూల [illegible] చెప్పిన పైశ్లోకభావాన్ని [illegible] చిన్ని కందపద్యంలో ఇమిడేటట్లు అనువ [illegible] [illegible] [illegible] శ్లోకాల [illegible] [illegible] కందాలలో [illegible] నాకు. పైశ్లోకానికి తెనుగుసేత [illegible] [illegible] రచింపబడింది ~

కం. [illegible], వక్షో, [illegible], [illegible], గళ,
[illegible], నాసిక-పేణు, మణి, మృగమద,
శ్రీగం
ధ, [illegible], [illegible],
[illegible]
[illegible].

మూలశ్లోక భావానికి భంగం వాటిల్లనీయక అనువాదంలో కొంత చిత్రకవిత కూడ చోటు చేసుకుంది. [illegible]-

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

పై శ్లోకం [illegible] [illegible] ~

కం॥ [illegible]
[illegible]
నమం
దిత నయనముల [illegible]
యుతనిఖ మధురదుదిగలని యునిచెద
మనమున్.

శ్లో॥ జాగృహి జాగృహి చేత
శ్చిరాయ చరితార్థతా భవతః
అను భూయతా మిదమిదం
పురః స్థితం పూర్ణ [illegible]

పైశ్లోకం విరోధ్య కందంగా [illegible] మైనది.

కం. గతకాలరీతి [illegible]
[illegible]
[illegible]
[illegible]

మరికొన్ని [illegible] శ్లోకాలకు అనువాద [illegible] గమనింతుతి-

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
కలిత [illegible] నౌమిగోపాలబాలం.

[illegible]
ధారు వధూజారు [illegible] మురళీ
స్వార రవాపార మతే
[illegible].

శ్లో॥ దేవహేలం దయతా [illegible]
దవ్య కుంకుమ సనాథ కాంతయే
వేణుగీత గతిమూల వేదసే
తేజసే తదిదమోం నమో నమః

[illegible] గోపీ
[illegible]
[illegible]
వంద [illegible].

శ్లో॥ మోక్ష ప్రమోక్ష [illegible]
మద్యైవ [illegible]
తద్యం [illegible] త్రిజగ [illegible]
[illegible]
[illegible].

(తరువాయి 10వ పేజీలో)

ప్రాచీన సాహిత్యామృతం

ఉద్దేశం :-

నిన్న లేనిదే నేడూ, నేడు లేనిదే రేపూ ఉండవు. నేటివారు నిన్నటిని గురించి తెలిసినవాళ్ళద్వారా తెలుసుకోవడం అవసరం. తరాలు మారిపోతూ ఉంటాయి, కనుక ఇది తప్పనిసరి.

అయితే ఒక్కోమారు చెప్పేవారే కరువైపోతారు. ఒకవేళ చెప్పేవారు కనిపించినా, వారు చెప్పేది అర్థంకాకపోవచ్చు. మనం చెప్పేవన్నీ అందరికీ అర్థమవుతాయనుకుంటే మనం కొత్తగా చెప్పనక్కర్లేదు. అన్నీ ఇదివరకు చెప్పేసినవే ! కనుక మళ్ళీ కొత్త పద్ధతిలో కొత్త తరానికి చెప్పవలసివస్తోంది.

ఈ దృష్టితోనే నాకు తెలిసిన నిన్నటి సాహిత్యం గురించి కొన్ని వ్యాసాల్లో చెప్పదలిచాను. 'ఇవన్నీ మాకు తెలిసినవే' అనుకునేవారికోసం కాకుండా, కొత్తగా నేర్చుకునేవారికోసం ఈ ఓనమాలు. ఈవేళ ప్రాచీన సాహిత్యం గురించి అధ్యయనం చేయవలసిన అవసరాన్ని మళ్ళీ యూనివర్సిటీలు గుర్తిస్తున్నాయి. విద్యార్థులు, సాహిత్యం చదవనివారు కూడా పరీక్షార్థులుగా సాహిత్యాన్ని చదవాల్సివస్తోంది. పబ్లిక్ సర్వీసు కమీషను అలాంటి అవసరాన్ని కల్పించినందుకు అభినందించాలి. చాలామంది వస్తూంటారు మాకు పఠనీయ సామగ్రి కావాలంటూ ఆ కొరకు. ఏం చెప్పాలి ? చెప్పినా, ఆ గ్రంథాలు లభిస్తాయా ? ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, పాఠనిషయాలే ఈ 'ప్రాచీన సాహిత్యామృతం' శీర్షికతో 'సమాలోచన' ద్వారా ధారావాహికగా సమర్పించదలిచాను - అదీ సంగ్రహంగానే ! —మి. రా.

2. రామరాజభూషణుడు - ఒక సామాన్య పరిచయం

—డాక్టర్ మిరియాల రామకృష్ణ

రామరాజభూషణుడు అద్వితీయమైన సాహిత్యశిల్పంగల మహాకవి. అడుగడుగునా రెండేసి అర్థాలతో వ్యంగ్యాన్ని సాధించి, వసుచరిత్రలోని ప్రతిపద్యాన్నీ చమత్కారంతో శబ్దశిల్పంతో ముంచెత్తివేశాడు. తెలుగులో కవిత్వం అల్లడానికి ఒక్క వసుచరిత్రను చదివితే చాలును.

రామరాజభూషణుడినే 'భట్టుమూర్తి' అంటారు. అళియ రామరాజు ఆస్థానానికి అలంకారంగా భాసించిన ఈ భట్టుమూర్తికి . రామరాజభూషణు డనేది సార్థక బిరుదమై పోయింది, భట్టుమూర్తి మూడుకృతుల్ని రచించాడు. వాటిలో మొదటిది కావ్యాలంకార సంగ్రహము. ఇది అలంకారశాస్త్రగ్రంథం. రెండోది వసుచరిత్రము. ఇది రసవంతమైన ప్రబంధం. మూడోది హరిశ్చంద్రనలోపాఖ్యానం. ఇది ద్వ్యర్థికావ్యం. హరిశ్చంద్రుడి కథనీ, నలుడి కథనీ జోడించి, ఒకే పద్యంలో రెండేసి అర్థాలువచ్చేలా రచించాడు. అందుకే ద్వి + అర్థి = ద్వ్యర్థి అయింది.

వందమందికి ఒకేసారి పద్యాలు చెప్పడం, గంటకు నూరుగ్రంథాలను రచించడం వంటి సాహిత్యపుగారడీ పనుల ఎన్నింటినో సునాయాసంగానే చేయగలనని రామరాజభూషణుడు స్వయంగానే చెప్పుకొన్నాడు. పాండిత్యమూ మేధాశక్తి కలిస్తేగాని ఇలాంటి మహాకవి పుట్టడని నిస్సందేహంగా చెప్పవచ్చును.

మనుచరిత్ర రచించి, రాయలవారి సన్మానాలను పొందిన పెద్దనతో పోటీ పడినందువల్లనే రామరాజభూషణుడు వసుచరిత్రను రచించి ఉంటాడని విమర్శకుల అభిప్రాయం. కానీ వసుచరిత్ర రచన పూర్తికాకుండగనే, రాయలు మరణించడం వల్లనూ, అళియ రామరాజు కూడా దివంగతుడైనందువల్లనూ, తన కావ్యాన్ని రామరాజ భూషణుడు తిరుమల రాయలకంకితం చేశాడు

మనుచరిత్రలో పెద్దన సాధించలేక పోయిన వస్త్వైక్యాన్ని రామరాజభూష

ణుడు వసుచరిత్రలో సాధించగలిగాడు. వసుచరిత్రలో నాయకుడు వసురాజు. నాయిక పేరు గిరిక. మొదటినుంచి చివరి దాకా గిరికా వసురాజుల ప్రణయమే వసుచరిత్రలోని కథావస్తువు.

మనుచరిత్రలో పెద్దన సాధించలేక పోయిన మహాకావ్య లక్షణాలనన్నింటినీ రామరాజభూషణుడు వసుచరిత్రలో సాధించగలిగాడు.

వ = వసురాజుయొక్క; సుచరిత్ర = మంచికథ అని కూడా వసుచరిత్రకు చక్కని అర్థం చెప్పవచ్చు. మనుచరిత్ర కిట్టి చమత్కారార్థం లేదు.

రామరాజభూషణుడు భారవి, మాఘుడు, శ్రీహర్షుడు మొదలయినమహాకవుల కోవకు చెందుతాడు. ఇతనికి రసం మీద కన్నా అలంకారం మీదనే చూపెక్కువ అని కొందరంటారు. 'శబ్దశక్తి మూలధ్వని' రామరాజ భూషణునకు చాలా ఇష్టం. ఆయన పద్యాలన్నీ అలాంటి 'ధ్వని'కి ఉదాహరణాలుగానే భాసిస్తాయి. ప్రతిపద్యాన్నీ అవిధంగా రచించిన మరోకవి మన తెలుగుభాషలో మరొకడెవరూ లేడు.

భట్టుమూర్తి గొప్ప సంగీతవిద్యావిశారదుడు. తన వసుచరిత్రలో నాయికయగు గిరిక వీణవాయించు ఘట్టంలో ఈ విషయం బాగా స్పష్టమవుతుంది. అంతేగాదు; వసుచరిత్రలోని పద్యాలన్నీ వీణమీద స్వరం కట్టి పాడటానికి వీలుగా రచింపబడ్డాయి. ఆ పద్యాలు అద్భుతమైన లయతాళాలతో సాగిపోతాయి.

మనుచరిత్రలో పెద్దన చూపలేకపోయిన నాటకీయ శిల్పాన్ని రామరాజభూషణుడు వసుచరిత్రలో ప్రదర్శించాడు. నాటకంలో నాందీ శ్లోకంలో కథాసూచన ఉంటుంది. అలాగే వసుచరిత్రలో మొదటిపద్యమైన 'శ్రీభూపుత్రి వివాహవేళ' అనే పద్యంలో 'గిరికా వివాహం' సూచింపబడింది. పాత్రప్రవేశాదులను నాటకంలోలాగే భట్టుమూర్తి వసుచరిత్రలో నిర్వహించాడు.

వసుచరిత్రనుబట్టి భట్టుమూర్తి సర్వశాస్త్రజ్ఞానం గలవాడని తెలుస్తుంది.

మనుచరిత్రను అనుకరిస్తూ అంతకన్నా అన్నివిధాలా విశిష్టంగా వసుచరిత్రను తీర్చిదిద్దాలని భట్టుమూర్తి తాపత్రయపడినట్లు స్పష్టపడుతుంది. అందుకెన్నో నిదర్శనాలున్నాయి. వరూధిని ఏడ్పును పెద్దన వర్ణిస్తే, దానిననుసరిస్తూనే గిరిక ఏడ్పును భట్టుమూర్తి వర్ణించాడు. తిమ్మన సత్యభామ ఏడ్పును వర్ణించాడు.

పెద్దన- 'పాటున కింతులోర్తురె!
కృపారహితాత్మక!...'
భట్టుమూర్తి- 'ఆ నాబిల్లి వెలుంగు వెల్లికలు
డాయన్ లేక ...'
ముక్కుతిమ్మన - 'మునుఁ బుట్టి
డెందమున హెచ్చిన ....'

అల్లసాని పెద్దన అలాఇలా ఏడ్చాడు
ముక్కుతిమ్మన ముద్దుముద్దుగా ఏడ్చాడు
భట్టుమూర్తి బావురుమని ఏడ్చాడు

అంటూ రామలింగడు పరిహసించాడట! నిజంగా భట్టుమూర్తి పద్యం అసహ్యంగానే ఉందని విమర్శకులు ఘోషించారు.

రాయలయుగం తరువాతి కవులందరూ రామరాజభూషణుని కవితాశక్తికి ముగ్ధులై అతనిమార్గంలోనే పడిపోయారు. అందువల్లనే తెలుగులో ఎన్నో 'పిల్ల వసుచరిత్రలు' వెలువడ్డాయి. అట్టికావ్యాలు రచించినవారిలో కనుపర్తి అబ్బయ్య, అడిదం సూరకవి, కృష్ణకవి, తిమ్మకవి మొదలైన వారున్నారు.

వసుచరిత్రలో శబ్దవిన్యాస నైపుణ్యం ప్రధానపాత్ర వహించిన మాట నిజమే అయినా పాత్రపోషణ కూడా చక్కగా నడిచింది. ఈపాత్రపోషణకు నిదర్శనమైన పాత్రల్లో 'మంజువాణి' పాత్ర ఒకటి. వసుమహారాజు ఎదురుపడగా మంజువాణి అంటుంది-

'నేడుగా మాకనిందిత సర్వసామగ్రి
సవరించె నీ రాక నవలయోక'

అంటూ స్వాగత వాక్యాలు పలికింది. 'ఓ రాజా! నీవు రావడం మాకు భాగ్యమైన పండుగను కలిగించిం' దని ఒక అర్థం. 'ఓ చంద్రా! నీ పున్నమి మాకు పర్వదినాన్ని ప్రసాదించిం' దని మరో అర్థం. ఇలాగే చక్కని శ్లేషతో సాగుతుంది.

రెండర్థాలవల్ల 'అలంకారధ్వని' వస్తుంది.

గిరికాసంగీత కళారహస్య నిధిత్వం వసుచరిత్రలో అడుగడుగునా తాండవిస్తుంది. కోలాహలుడు కట్టించిన గిరికా సంగీతసౌధాన్ని ఆ మహాకవి ఇలా వర్ణించాడు.

శా॥ వీణావాదన వేళలన్ ఘుమఘుమా
విద్యోతినింపన్ జగత్
ప్రాణాచంచల శైలకన్య నవదీప
శ్రేణి కాపాదియై
రాణింపన్ ముఖలక్ష్మికిన్ ముకురమై
రంజిల్ల లేఁబట్టికిన్
మాణిక్యాయతనం బొనర్చె
గిరియాత్మశ్రీ ప్రభావంబునన్.



3. అడవి (కవిత)

—శ్రీ ధూర్జటి వేంకటబాలాజి

అడవిని పరుకవదాం రండి!
అడ్డంగా పెరిగిన వృక్షాలను
అడ్డదిడ్డంగా పెరిగిన తీగలను
అడుపులో వెదదాం రండి!
అరణ్యంలో బ్రతుక్కు అర్థంలేదు
మానవకోటి కాకపోయినా
ప్రాణికోటి బ్రతుకుతుంది
వన్యప్రాణులనుండి
వనమాలికల దాకా
భయంకర కాల సర్పాలనుండి
మృగరాజుల
గజరాజుల వరకు
కరగిపోయే శిలలనుండి
కఠిన పాషాణ కర్కశహృదయాల వరకు
కనిపించే జీవరాశులనుండి
కనిపించని సమస్త చరాచరజగత్తు వరకు
సమస్తాన్ని కడుపులో దాచుకొన్న
నిజానికి అడవి ఎంత గొప్పది

* * *

అడవిని పాలించే మృగరాజుకన్నా
అడవిని రక్షించే వృక్షరాజుమిన్న
పాపాల్ని - శాపాల్ని
బాధల్ని - బరువుల్ని
సమస్యల్ని - సంతోషాన్ని
వియోగాన్ని !- ఖేదాన్ని
కష్టాలను - కన్నీళ్ళను
కడుపునిండా నింపుకొన్న
కడలివంటి అడవికి ఎంత బాధ!
నాలన్న వాళ్ళు లేక
అడవి క్రుంగిపోయింది ఎంతగానో
అకాలంగా వచ్చిన వృద్ధాప్యంలో
వంగిపోయిన శరీరంతో క్రుంగిపోయింది
అవమానాలను - ఆందోళనలను
గర్భశోకంతో
అగర్భదరిద్రం కూడగా
తలఎత్తిన మాతృమూర్తిలా
నిరంతరం శోకించింది
శోకభారాన్ని కడుపులో దాచుకొంది
చిన్నపిల్లాడిలా
అడవి ఏడుస్తుంది

* * *

అహంకారాన్ని అందలం ఎక్కించి
ఆత్మాభిమానాన్ని కాళ్ళకింద నింపుకొని
మానావమానాలను కడుపులో నింపుకొని
మాటల్నే బాణాలుగా
స్వార్థాన్నే సాధనంగా
పరిపాలించే నేతలు వెళ్ళి పోయారు
ప్రజలలో ఐకమత్యాన్ని
ఓటుకే ఒక్క తలంపోటును
ఫిరంగిలా మార్మ్రోగించినపుడు
కోయి కతుష్కుల్లా
అతుల, కోట్ల హృదయంలో పెల్లుబికిన
చైతన్యం
అనంత జీవశక్తిగా మారి
ఒక్కసారి పెల్లుబికి
పదవీభ్రష్టుని గావించడం చరిత్రకు
క్రొత్తకాదు
చరిత్రను పరిశీలిస్తే
ఇటువంటి సంఘటనలు
ఎన్నో...ఎన్నో...ఎన్నో.... ఎన్నెన్నో
అయినా
మనిషిలో మార్పు లేదు
కాలం ఇచ్చిన తీర్పు
ఒక్కటే ముందుకు నడిపే ఒకే ఒక్క
సాధనం

* * *

అడవిని చైతన్యవంతం చేయాలంటే
మృగరాజును ముందు మార్చాలి
మృగరాజులోని అహంకారానికి భరత
వాక్యం పలకాలి
అప్పుడు
అడవి
మరుభూమిగా మారిన శిథిలాలయంకాదు
జీవచైతన్యాన్ని నింపుకొన్న నందనవనం
అందులకు-
ప్రజాశక్తి ఒక్కటే జన చైతన్యశక్తి
ఆ శక్తికి-
అహంకారపూరితులందరూ లొంగి
పోయిన ఖైదీలే!

(0)

(8వ పేజీ తరువాయి)

కం. గోపికల వేయు వాదుల
కోపక కవ్వంబు త్రాట నొగి జననియు నా
పావని రోలం గట్టిన
కూ పెట్టగ దొంగి జగము కుడిచి హాహా.

వెలగపూడి వెంగన్న - పురుషోత్తమ కవులను గురించి సమగ్రంగా చర్చిస్తూ వారి కృష్ణకర్ణామృతం తెనుగుసేతలను తులనాత్మకంగా పరిశీలిస్తూ అనువాద విధానాన్ని కవితా వైభవాన్ని భాషావిశేషాలనూ మున్నగువాటిని ప్రామాణికంగా చక్కగా విశ్లేషిస్తే ఒక సిద్ధాంత గ్రంథమే తయారవుతుంది.

పురుషోత్తమకవిని గురించీ అతడి తెనుగు సేత కృష్ణకర్ణామృతాన్ని గురించీ మొట్టమొదటిసారిగా తెలియజేసే ఈ సంక్షిప్త వ్యాసాన్ని మరొక మూలశ్లోకం దాని అనువాద పద్యం ఉదహరిస్తూ ముగిస్తాను.

శ్లో॥ ఈశానదేవ చరణా భరణేన నీవీ
దామోదరస్థిరయశః స్తబకోద్గమేన
లీలాశుకేన రచితం తవ దేవ కృష్ణ
కర్ణామృతం వహతు కల్పశతాంతరేఽపి.

కవి తనపేరును కూడా ఇమిడ్చి పై శ్లోకాన్ని ఇట్లు తెనిగించినాడు-

కం. హరమత నీకీర్తి స్తవ
కరతిన్ లీలాశుకోక్త కర్ణామృతమున్
ధరణీపతి పురుషోత్తము
డరుదుగ కందముల నొనగె నాకల్పము
గాన్.

...——....

4. సౌభాగ్యగారి "సింహావలోకనం" (గ్రంథ విమర్శ)

—శ్రీ పాతూరి రఘురామయ్య

కవిపేరు 'సౌభాగ్య'. కావ్యమేమో 'సింహావలోకనం'. దీన్ని ప్రపంచకవిత అన్నాడుకవి. ఈయన హైదరాబాదు నివాసి. అనగా భాగ్యనగర నివాసి. భాగ్యనగరమువలెనే సౌభాగ్యకవిత్వము కూడ చీకటివెలుగులతో సమాకర్షణీయంగా ఉంది.

ఒకకావ్యం చదివితే ఇతర మరిచి పోకుండా జ్ఞాపకానికి నిలవాలని కొందరి అభిప్రాయం. కనీసం ఒక్కపాదమైనను గుర్తు నిలవగలిగేదిగా ఉండాలి. సౌభాగ్య కవిత్వం యొక్క విశిష్టత ఏమంటే కావాలని బాగా జ్ఞాపకం చేసేతప్ప జ్ఞాపకానికి నిలవనంటుంది. అజంతాలాగానో, శివారెడ్డిలాగానో, శేషేంద్రలాగానో మరెవరో ఆధునిక కవిలాగానో కవిత్వం చెప్పాలని కసరత్తు చేస్తున్నాడు సౌభాగ్య. ఈ అభ్యాసం అంకురం దశలోనే ఉంది. ఇంకా బాగా కృషిసాగిస్తే ఈకవి ఉన్నత శిఖరాలకు ఎదుగుతాడన్న నమ్మకం కలుగుతున్నది.

ఈకావ్యంలో 'ఉగ్రవాదం' అన్న ఖండిక ఒక్కటి మినహాయిస్తే మిగిలిన ఖండికలన్నీ రొటీన్ పొయెమ్స్ కోవలోకి వస్తాయి. ఏదో ఒక యాంత్రికత, అసహజత్వం. అసమగ్రత ఆయా ఖండికలకు అంటుకున్నది. ఉదాహరణకు జాతీయ రహదారి కవితలో నాలుగు సుదీర్ఘ పాదాలు షాపుల పేర్లతో కూడి ఉన్నాయి, ఇందులో ఇంకా 'గంతులేసే పిల్లగాలి', 'సుదూరంగా పెద్దకొండ' వంటివి పాఠకుని స్మృతిపథానికి స్ఫురించనివి. అట్టివానికి Foot notes ఇచ్చివుంటే బాగుండేది. 'కొండల్ని వదిలిన కొండదేవతలు' అని రాశారు. వాళ్ళు 'జాతీయ రహదారికి ఎదురీది నగర భవిష్యత్తు చెప్పడానికి నడచిపోతారు.' అని రాశారు. బహుశః వాళ్ళు ప్రగతివాదులు కావచ్చునను కుందాం? మరి నడచి ఎటు పోవడం? మరి కొండల్ని వొదలడం అంటే లొంగిపోవడమా ? ఇవన్నీ పాఠకుడికి ప్రశ్నలుగా ఎదురౌతాయి. ఇష్టమొచ్చినట్లు పేరిస్తే కవిగారే మొదటిఖండికలో కలిగించినట్లు కష్టమే మిగులుతుంది?

సౌభాగ్యగారు పేజీ కంటె తక్కువ ఎప్పుడూ రాయరు. వీరు సుదీర్ఘ ఖండికలే వ్రాస్తారు. పాదాలు కూడా సుదీర్ఘంగా ఉంటాయి. ఈ సుదీర్ఘత్వంవల్ల పాఠకుడు భయపడిపోతాడు. పాఠకులు అసలే కవిత్వంపట్ల చాలా తక్కువ శ్రద్ధ చూపుతున్నారు. అలాంటప్పుడు ఇలా సుదీర్ఘ ఖండికలు పేజీ కంటె ఎక్కువ రెండు మూడు ఇంకా అంతకుమించి వ్రాసుకుంటూపోతే కవిత్వం అనాకర్షణీయంగా తయారయ్యే ప్రమాదం ఎదురౌతుంది.

సౌభాగ్యగారు ఇదివరలో కృత్యాద్యవస్థ అనే సంపుటి ప్రచురించారు. ఇలాంటి సంపుటాలు కోకొల్లలుగా వస్తున్నాయి. వీటిలో చదివించే గుణం లోపిస్తున్నది. ఇవి కవులు, కవుల బంధుమిత్రులు మాత్రమే పునః పునః చదువుకొని ఆస్వాదించ (?) వలసిన స్థితి సంప్రాప్తించేలా ఉంది.

కవిత్వవస్తువు విషయంలో సరైన దృక్పథం సౌభాగ్యగారికి ఉంది. కాని రూపం విషయంలో లేదు. ముఖ్యంగా దీర్ఘత్వం పరిహార్యం. పాదాలూ, ఖండికలు పొడవు తగ్గించి సూటిగా క్లుప్తంగా చమత్కార సహితంగా వ్రాస్తే బాగుంటుంది, పాఠకులు చదివే విధంగా, వారిచేత చదివించే మహిమాన్వితంగా ఆధునిక కవులు కవిత్వం వ్రాయాలి.

'అత్యాధునిక కవి' అంటూ తోటి కవులందరినీ కోపగిస్తూ, వెక్కిరిస్తూ అవహేళనచేస్తూ సౌభాగ్యగారు ఒకఖండిక రాశారు. ఈ పద్ధతి బాగుండదని సౌభాగ్యగారికి మనవి.

***

5. భరతమాత

—శ్రీ గౌరీభట్ల రఘునాథశర్మ

ఎందరో వీరమాతలు జయించి
యొసంగిన శౌర్యధామినిం
కెందరో త్యాగశీలురుదయించి సమర్పణ
జేసికొన్న నా
రెందరో రాజశేఖరులు నేలిన భారత నీవ
నేకలి
ట్లెందరికన్న నమ్మరో మహీ! చరితార్థము
గల్గువారలన్'

స్వార్థంబులో నిండుసంస్థలు నేడుండి
నిస్వార్థ దందున నిలువ గండ
కీచకాదము లెల్ల కాచుకని కూర్చుండె
ద్రౌపది మానంబు దక్కగలద
గడ్డిపూవులు నేడు గద్దెలు నేలిన
సంపెగపూవు నింక సొంపుగలద
చీకటి మూసిన క్షేత్రంబు నుండిన
చిరుదివ్వెలుండ చిరంజీవులగున.
వచ్చిరానట్టి కవివరుల్ వంద్యులౌర
పద్యధౌరేయులును నేడు పారిపోగ
నాటి సాహితీ కళలనీ నాడు నిలుప
భారతీదేవి నీవైన పాటుపడుము.

కలనమ్మా కలవందురే సురుచిరాకార
స్వరూపంబునే
కలరన్ నీ సుకుమార పారవర
సాహామ్యంబు నందించితే
నెలచందంబున పద్యమాల్ నిలుపి
వెన్నెల్ జల్కు సత్సాహితీ
నెలవై నిల్వగరమ్మ నే హృదయజాతీ
శ్రీ కళోపాసుడన్'

(*.*)

6. మహాకవి శ్రీ బులుసు వేంకటేశ్వరులు

—శ్రీ పల్లా శ్రీరామచంద్రమూర్తి, M.A.,
—డా॥ A. నరసింహమూర్తి, M.A., Ph.D.,

ప్రాచీన సంప్రదాయరచనలు కావించుట మృగ్యమగుచున్న ఈ ఆధునికయుగంలో, తద్రచనలు పెరపుచు దాని ఉనికిని నిలబెట్టడానికి అవిరళ కృషి సల్పుతున్న సాహితీమూర్తులు మన తెలుగు గడ్డపై వర్ధిల్లుతూనే యున్నారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ; కళాప్రపూర్ణ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారలు ఈకృషిలో ముందుతరానికి చెందినవారు. ఈ మహాభాగుల బాటలోనే పయనిస్తూ, ఈతరం ప్రతినిధిగా నేనున్నానంటూ సాహిత్యాభిలాషులకు దర్శనమిస్తారు ఆర్షకవియైన విద్వాన్ బులుసు వేంకటేశ్వరులుగారు.

సాంప్రదాయ ఫక్కీలో శతాధిక గ్రంథాలు వెలయించిన ఈకవిచంద్రుడు తూర్పుగోదావరి జిల్లా పొడగట్లపల్లి సమీపమందున్న రామచంద్రపురం గ్రామంలో ది. 18-10-1917 వ తేదీ ఉదయం గం. 9-30 ని॥లకు ఉదయించారు. అన్నపూర్ణమ్మ, వేంకట సుబ్బావధానుల చతుర్థ తనయుడు. గౌతమస గోత్ర పవిత్రులు. వెలనాటి వైదిక బ్రాహ్మణులు. ఈ కవిలో కవితాబీజము అంకురించిన విధానము మిక్కిలి ఆశ్చర్య జనకము.

అది ఈకవి రాజోలు లోని బోర్డు హైస్కూలులో నాలుగోఫారం చదువుతున్న రోజులు. యోగానంద ఆంధ్ర రామాయణం రచించిన యోగానందయ్య పంతులుగారు ఆ స్కూలులో తెలుగు మాష్టారు. సహజంగా కవి కావటంచేత క్లాసులో పిల్లలకద్ద పద్యాల వర్షం కురిపించడం. ఈయనకు అలవాటు. వీరి వాన చినుకుల్లో మన బులుసు వారు తడిసిపోవడంతో పద్యాలురాసే జబ్బు చేసింది దాంతో ఈయన కలం

'పుట్టించిన దేవుడె తా
పెట్టించును భోజనంబు ప్రేమయడరగా
కట్టించును పుట్టంబుల
ఎట్టులు జీవించుటనుచు ఏలనగవలెన్'

అని పద్యాకృతి నిచ్చింది

మన 'వేంకటేశ్వరులుగారు రామనామోపాసకులు. అందుచేత; అన్నిటికీ ఆరాముడే దిక్కను నమ్మిక ఉన్నప్పటికీ బ్రతకడ మెలాగన్న భయం మాత్రము పీడిస్తుండేది. ఈభయానికి తానే సమాధానం చెప్పుకుంటూ పైపద్యాన్ని రచించారీయన.

అంతే ఈపద్యం పంతులుగారి దృష్టికి వెళ్ళింది. ఆయన తన మధుర కంఠంతో దీన్ని చదివారు. మెచ్చుకుంటూ ఇంకోటి రాయరా చూద్దాం' అని బులుసు వారిని ప్రేరేపించారు.

'రాతిలోని కప్ప నూతిలోని తాబేలు
చెట్టు తొర్రలోని చీమ కెవడు
పెట్టు భోజనంబు ప్రేమమీరగ వాడె
పెట్టు నీకు నాకు విశ్వమునకు'

వేంకటేశ్వరులుగారు రాసిన ఈ రెండవ పద్యం చదివి తెలుగుమాష్టారు ఉప్పొంగిపోయారు. దీనితో వేంకటేశ్వరులు గారిలోని కవి ఉదయించాడు. ఇలా 1934 లో ప్రారంభమైన ఈ బాలుని కవితాలత 1989 నాటికి చిగురు, పూత, కాయలతో విస్తరిల్లింది. దీనితో నూటయాభై గ్రంథ ఫలాలు సాహితీ సరస్వతికి అందించారు.

అప్పట్లో ఈయన కథలు కూడా రాసేవారు 'సైకిలు సరదా', 'తీరాచూస్తే ఏమీ లేదు', 'నామీదే బాబోయ్' మొదలైనవి ఈయన కథలు. బులుసువారి మరికొన్ని పద్యాలు, ఈకథలు భారతి, గృహలక్ష్మి త్రిలింగ మొదలైన పత్రికలు ప్రచురించేవి.

వీరి తండ్రి వేదపండితులు. ఇంటా వంటా కవిత్వం లేదు. అలాంటి కవిత్వం తన కెలా అబ్బిందా అని వేంకటేశ్వరులుగారే ఆశ్చర్యపోతుండడం కద్దు. కవిత్వమనేది మనిషికి పుట్టుకలోనే వస్తుంది. అలవాటు చేసుకుంటే అబ్బేది కాదు అనడానికి ఈకవి పద్యాలే ప్రత్యక్ష నిదర్శనం.

తన అన్నగారు పనిచేస్తున్న కాకినాడ పి. ఆర్. కాలేజీలో తాను కూడా బి. ఎ. చదువుకు చేరారు. ఈ చదువు మొదటి సంవత్సరంలోనే 'అష్టావక్ర చరిత్ర' అనే తొలికావ్య రచన చేసారు. అది అచ్చయితే బాగుంటుందని సరదాపడ్డారు. కానీ ఎలా? వెంటనే ఒక ఆలోచన తోచి దీని ప్రతిని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు వారికి అచ్చు నిమిత్తం పంపుతూ ఒక విన్నపం చేసారు. 'అయ్యా! ఇది నాతొలి రచన. మీరు దీనిని ఉచితంగా అచ్చువేసి పెట్టండి. మీ త్రిలింగ పత్రికకు నేను ఉచితంగా వ్యాసాలు రాస్తుంటాను.' అంటూ ఒక లేఖ రాసారు. 'అచ్చుకాగితం నిమిత్తం 40 రూపాయలు మాత్రం పంపండి' అంటూ వారినుండి సమాధానం వచ్చింది.

మళ్ళీ సమస్య ఎదురయ్యింది. వెంటనే ఇంకో ఉపాయం తోచింది. ఆకాలంలో జయపురం మహారాజు విక్రమదేవవర్మ కవితాప్రియుడు, అంతేకాక ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలరు కూడా. ఆయన మీద కొన్ని పద్యాలురాసి పంపుతూ; పై విషయాన్ని విన్నవించారు. అంతే మహారాజావారి నుండి 40 రూపాయలు వేంకటేశ్వరులు గారికి అందాయి. ఆ సొమ్ము వావిళ్ళవారికి పంపగా, వారు 'అష్టావక్ర చరిత్ర' కావ్యాన్ని చక్కగా ముద్రించి వందప్రతులు బులుసువారికి పంపారు. అందులో ఒకటి మద్రాసు, మరొకటి ఆంధ్రా విశ్వవిద్యాలయాల తెలుగుశాఖల్లోని ప్రొఫెసర్లకు పంపుతూ వారి ఆశీస్సులర్థించారు. ఉభయులు ఈ పుస్తకాన్ని మెచ్చుకోవడమే కాక మద్రాసు విశ్వవిద్యాలయం వారు బి. ఎ. మూడవసంవత్సర పరీక్షలోను; ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు దానితోపాటుగా 'భాషాప్రవీణ'కు సైతం దీన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించారు. అంతేకాదు. ఆయన బి. ఎ. మూడవసంవత్సరం లోకి వచ్చేసరికి ఈ 'అష్టావక్ర చరిత్రే' వీరికి పాఠ్యాంశమైంది. దీంతో ఆనందం, ఆశ్చర్యం, ఉత్సాహాలు మూడూ వేంకటేశ్వర్లుగారి హృదయంలో ఉప్పొంగాయి.

వావిళ్ళవారితో ఇలా ప్రారంభమైన తనపరిచయాన్ని బులుసువారు చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. వాళ్ళు ప్రకటించే పెక్కు పుస్తకాలు సంస్కరించడం, పీఠికలు వ్రాసి యివ్వడం వీరి వంతు; కాగా ఈయన రచనలు ఉచితంగా ప్రచురించి యివ్వడం వారి వంతు. ఈవిధంగానే వీరి 'వందమాల'నాటకం నాలుగుముద్రణలు పొందింది. దీన్ని మద్రాసు విశ్వవిద్యాలయంవారు పాఠ్యగ్రంథంగా నిర్ణయించారు. ఇక్కడ ఇంటర్‌కు పాఠ్యగ్రంథం ఈ వందమాల. పుస్తకాలవల్ల లభించిన ఆదాయంతో బులుసువారి కుమార్తె పెద్దకి వివాహ ఖర్చుకు సంతృప్తిగా సరిపోయినదట! ఈయన మద్రాసు విశ్వవిద్యాలయంలో విద్వాన్ పరీక్ష రాస్తున్నప్పుడు ఈ వందమాలే వీరికి పాఠ్యగ్రంథంకూడా. తన పుస్తకమే తనకు పాఠ్యగ్రంథమవడం ఇది రెండోసారి. వీరి వేణీసంహారంనాటకం పెక్కు విశ్వవిద్యాలయాల్లో బి. ఎ., ఎం. ఏ లలో తెలుగుపాఠ్యాంశంగా నిర్ణయమైంది. వీరి 'శ్రీకుమార్షి జీవితకథామృతం' అనే మహర్షుల చరిత్ర రెండు భాగాలను వావిళ్ళవారే ఉచితంగా ముద్రించారు. తరువాత వావిళ్ళవారు వెలువరించిన నిఘంటువు మూడుసంపుటాలను బులుసువారే రాసి పంపారు. పెక్కుపుస్తకాలను సేకరించడం కూడా వారి అభిరుచులలో ఒకటి. ఈ అభిరుచి వల్ల వీరిల్లు ఒక సాహితీనిలయంగా నేడు గోచరిస్తుంది.

అష్టావక్ర చరిత్రం, అహల్యాగౌతమం, అరుంధతీ వశిష్ఠం, వేంకటేశ్వరులుగారి పవిత్ర పద్యకావ్యాలు. సులభసుందరమైన శైలిలో, హృద్యమైన పద్యాల్లో మహర్షుల్ని కావ్యనాయకుల్ని చేసి; ఋషిపత్నుల్ని నాయికలుచేసి ఈగ్రంథాలు తీర్చిదిద్దారు. ఆధ్యాత్మిక, నైతిక, ధార్మిక, సారస్వతాదర్శాలు ఈకావ్యాల్లో ప్రతిబింబిస్తాయి. ఈకావ్యత్రయం ఆంధ్ర సారస్వత వినువీధుల్లో ధృవతారల్లా ప్రకాశిస్తున్నాయి.

ఈయన రచించిన మహర్షుల చరిత్ర ఎనిమిది సంపుటాలు. పెక్కు విశుద్ధవిషయాలకు సమన్వయాన్ని ఈసంపుటాల్లో చూడగలము. విషయం, భాష, చెప్పే ధోరణి ఉదాత్తంగా ఉండడం వల్లనే కంచి కామకోటిపీఠాధిపతి మొదలు; సామాన్య ప్రజానీకం వరకూ ఈ గ్రంథాన్ని మెచ్చుకోవడం కద్దు. పెక్కుముద్రణలు పొందడం దీని విశిష్టతకు తార్కాణం.

శతక రచనలో మన బులుసు వారిది అందె వేసినచేయి. శతకరచనల ద్వారా దేవతలను స్తుతించడం అనూచానంగా వస్తున్న కవి సంప్రదాయం శ్రీరామ, శ్రీకృష్ణ, కాశీవిశ్వేశ్వర, వేంకటేశ్వర, లక్ష్మీ సరస్వతి, శాంభవి, త్రిపురసుందరి, అన్నపూర్ణ మొదలైన దేవతలు మన కవిచంద్రుని వల్ల శతక రూపంలో వినుతించ బడినవారే. నీతి నియమాలకు, ఆధ్యాత్మికోన్నతికి, భక్తి జ్ఞానవైరాగ్యాలకు వీరి శతకాలు ప్రతీకలు.

పరాశరస్మృతి సంగ్రహం, భారత సావిత్రి, భక్తగీతాలు, నీతిగీతాలు, స్తుతిగీతాలు, వైరాగ్యగీతాలు, తిరుప్పావు మొదలైనవి ఈకవిరాజు కృతమైన లఘుకావ్యాలు, భక్తిసంపదతో పాటుగా; సాహితీ విలువలు సైతం సంతరించుకొన్న గ్రంథరాజాలివి. ఇవి తెలుగుతల్లి నీతుల నిధులు, సుందర పేటికలు.

భారతీ వ్యాసాలు, భారతీ నీరాజనం, శ్రీరామకథా సామ్రాజ్యం వీరి విమర్శన గ్రంథాలు. బులుసువారి సుకుమార విమర్శన శక్తికివి నిదర్శనాలు.

తెలుగుసాహిత్యానికి శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు తలమానికము. సుప్రసిద్ధులైన పండితుల కృషిలో దీని నిర్మాణం జరిగింది. వీరిలో వేంకటేశ్వరులుగారు సైతం ఉండడం సంతోషకరం. శబ్దప్రపంచం ఈయన స్వాధీనం. సంతానం, ఓర్పు, నిదానం, సద్యస్స్ఫురణ వీరికి ఎన్నో తెచ్చి పెట్టాయి.

రామాయణ, భారత, భాగవతాలు తెలుగులో ప్రస్థానత్రయాలుగా పేరొందాయి. ఈ మూడు గ్రంథాల్ని ఒక్క చేతిమీదుగా రచించిన ఘనత ముందు తరంలో కళాప్రపూర్ణ శ్రీపాద కృష్ణ

మూర్తిశాస్త్రిగారు కైవసం చేసుకున్నారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు సైతం తమ రామాయణ కల్పవృక్షం వల్లనే కీర్తిని గడించారు. అధ్యాత్మరామాయణ, భారత, భాగవతాల్ని నిర్వచన నియమంతో బులుసు వేంకటేశ్వరులుగారు రచించి, ఈతరానికి ప్రాతినిధ్యం వహించారు. అంతేకాక వాల్మీకి రామాయణం, దేవీ భాగవతరచనలు యథామూలం పద్య కావ్య రూపాలుగా సంతరించారు. వాసిష్ఠ రామాయణం సైతం తెనుగు, ఇంగ్లీషులలో వచన రూపాలుగా నేడును అవతరిస్తున్నాయి.

శ్రీవేంకటేశ్వరస్వామి కథలను ఇతివృత్తంగా స్వీకరించి, దానికి తన ప్రతిభా, వ్యుత్పత్తి, అభ్యాసాలను జోడించి ఐదుఆశ్వాసాల్లో 'శ్రీవేంకటేశ్వర విజయ' మనే మహాకావ్యాన్ని వెలయించారు. ఇందు పెక్కు రసవద్ఘట్టాలు గోచరిస్తాయి. ఈకావ్యం శృంగార రస ప్రధానమైనప్పటికీ; భక్తి జ్ఞానవైరాగ్యాలకు స్థానం కల్పించకపోలేదు. తన గ్రంథాల్ని తానుగా ప్రకటించుకోవడం ఈ కవిలోని ప్రత్యేకతలో ఒకటి.

ఇంతకీ ఈకవిరాజు వృత్తిరీత్యా ఆంగ్లోపన్యాసకులు కాగా, ప్రవృత్తిరీత్యా తెలుగు సాహితీ స్రష్టలు. ఆంగ్ల భాషలో వీరికి మూడు ఎం.ఎ. డిగ్రీలున్నాయి అవి, నాగపూర్ విశ్వవిద్యాలయం నుండిసాహిత్యంలోను; బీహార్ విశ్వవిద్యాలయం నుండి నాటకంలోను, రాంచీ విశ్వవిద్యాలయంనుండి నవలలోను ఎం. ఎ. డిగ్రీలు పొందారు. కాకినాడలోని పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఆంగ్లోపన్యాసకులుగా పనిచేసి, వృత్తిరీత్యా నేడు విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఆంగ్ల భాషలో అభినివేశ ముండడం వల్ల ఆ భాషలో సైతం సుమారు పది రచనలు కావించారు. ప్రస్తుతము వీరు వాసిష్ఠ మహారామాయణాన్ని తెలుగుతో పాటుగా ఆంగ్లభాషలో సైతం ఒకేమారు వెలయించుచుండడం ఆనందదాయకం. తెలుగుభాషలో సుమారుగా మూటనలుబదికి పైగా వీరి రచనలు వెలిసాయి. వీరికృతులలో మేటియైన అధ్యాత్మ రామాయణం వల్ల వీరి వ్యక్తిత్వాన్ని దర్శించవచ్చు. తన జీవిత చరిత్ర తనకే చిత్రంగా ఉందిట.

'చిత్తమెల్లను సంస్కృత సేవ వెలయు
నెదను మన మాతృభాషయే
మెదలు మిగుల
నాంగ్ల భాషాబ్ధిలో నుపన్యాసకత్వ
వృత్తి చిత్రంబు నాదుజీవితచరిత్రి'
అవతారిక_పద్యం 28

సంస్కృతాంధ్రాంగ్ల మూలభాషలో తన ప్రావీణ్యాన్ని బులుసువారు వ్యక్తం చేసారు.

'మాతృభాష మహనీయ దివి కన్న మిన్న' అంటూ మాతృభాషాభిమానాన్ని వ్యక్తం చేసిన తీరును చూద్దాం.

చ. 'తెలుగున నున్న తీపియును
దేటతనంబును సౌకుమార్యమున్
విలువయు వన్నెచిన్నెలును
వింతదనంబును నందచందముల్
చలువయు సౌరభంబును బ్రశస్తత
లేవు ప్రపంచ భాషలన్
తెలుగున మాతృభాషనె కృతిన్
రచియించెద నిష్టసిద్ధికై'
అవతారిక - పద్యం 44

ఈపద్యంవల్ల కవిగారి స్వీయభాషాభిమానం ద్యోతకమౌతున్నది. తెలుగులోని తీపి ఇతరప్రపంచ భాషలలో సైతం కానరావట! ఇది స్తవముకాదు. వాస్తవమే కదా! 'దేశభాషలందు తెలుగు లెస్స' అన్న శ్రీకృష్ణదేవరాయల మెచ్చుకోలు అందుకేకదా.

వేంకటేశ్వరులుగారు మిక్కిలి వినయ సంపన్నులు. ఈక్రింది పద్యం చూడండి.

మ. 'రవికిన్ ముందట దీపముంచి నటు
సాంద్రజ్యోత్స్నకుం బ్రక్కఁ బిం
డి విరంబోసిన యట్లు మేలిమి
పసిండిగొండకున్ దాపునన్
జెవిపోగుల్ కదునిల్పి నట్లుగ
మహర్షి శ్రేష్ఠుడౌ వ్యాస స
త్కవి రామాయణ దేవవాణి నిటు
లాంధ్రం బందుఁ జే బూనుటల్.'
అవతారిక పద్యం 40

అనే ఈపద్యరత్నము కాళిదాస మహాకవి రచించిన రఘువంశమహాకావ్యంలోని

'క్వ సూర్యప్రభవో వంశః
క్వచాఽల్ప విషయామతిః,
తితీర్షుర్దుస్తరం మోహాదుడుపేనాఽస్మి
సాగరమ్॥
మందః కవి యశః ప్రార్థీ
గమిష్యామ్యుపహాస్యతామ్,
ప్రాంశులభ్యేఫలే లోభాదుద్బాహు
రివ వామనః॥' సర్గ-1

ఈశ్లోకాలలో సంవదిస్తున్నాయి.

ఈకవి మనస్తత్వము, వ్యక్తిత్వము తెలిపే ఈ దిగువ పద్యం అవలోకించుదాం.

చ. 'శ్రితజన కల్పకంబయిన
శ్రీ రఘురాముని పాదపద్మముల్
గతి యని నమ్మి మోక్షమునె
కాంచగవచ్చు నవశ్యమన్నచో
బతుకఁగఁ గూడు గుడ్డలకుఁ
బాటిలునే యిఁక లోటుకీవానికై
మతిచెడి దుర్మదాంధ ధనమత్తులఁ
జేరరు పండితోత్తముల్.'
అవతారిక_పద్యం 86

ఈపద్యము ధూర్జటి మహాకవి కాళహస్తీశ్వర శతకంలోని పద్యాన్ని తలపిస్తోంది. చూడండి.

రాజుల్ మత్తులు వారి సేవ
 నరకప్రాయంబు వారిచ్చు సం
భోజాక్షీ చతురంతయాన తురగీ
 భూషాదు లాత్మ వ్యథా
బీజంబుల్ ....
... .'

రాజులు మత్తులు, వారిసేవ నరకప్రాయమంటూ ధూర్జటి రాజుల్ని నిందించాడు. కవుల కావ్యాలు వాళ్ళకి అంకితాలు పరోక్షంగా ఇవ్వడాన్ని విమర్శించాడు. ఇదే బాట మన వేంకటేశ్వర్లుగారిది. నేడు రాచరికాలు లేవు కదా! అందుచేత పండితులు ధనవంతుల్ని ఆశ్రయిస్తారు. దీన్నే బులుసువారు వ్యతిరేకించారు. తన కావ్యాలు ఆయా దేవతలకే అంకితాలు ఇవ్వడం ఇందుకు నిదర్శనాలు. ఈపద్యం ఈకవిచంద్రుని వ్యక్తిత్వానికి అద్దంపడుతోంది. వీరి నిర్వచన అధ్యాత్మ రామాయణాన్ని కస్తూరి వేంకటసత్య స్వరాజ్యలక్ష్మిగారు సులభవచన శైలిలో రూపొందించారు. ఇది ఈగ్రంథ విశిష్టత తాత్పర్యం.

ఈ కవి చంద్రుని వర్ణించు ఒక చాటు పద్యాన్ని విలోకించుదాం.

సీ. 'పాలము దున్నని యట్టి పోతన్న
 యాతండు
 భూపాలురను జేరబోని యట్టి
శ్రీనాధుడగు;తన్ను జేరి 'మామా' 'మామ'
 అను మన్మసిద్ధిని గనని తిక్క
యజ్వ; అంతేకాదు_ఆరాజరాజు న
 రేంద్రు సన్నిధి పురోహితుడు కాని
నన్నయాచార్యుండు; సన్నుతంబుగ
 నాంగ్ల భాషాబ్ధి పుడిసిలి బట్టి నట్టి
ఆ అగస్త్యమహాముని; అరసి చూడ

కొండొక 'ప్రబంధ పరమేశ్వరు'డితండు
ఆర్ష భారత సంస్కృతికి గుర్తీక
ఈకవీంద్రుడు శ్రీ వేంకటేశ్వరుండు'

ఈకవిని ఒకానొక 'ప్రబంధ పరమేశ్వరు' డనడం అత్యుక్తి కానేకాదు. ఈ రీతిగా బులుసు వేంకటేశ్వర్లుగారు తెలుగుసాహిత్య చరిత్రలో తనకంటూ విశిష్టస్థానాన్ని సృజించుకొన్న ఘనులు. అత్యాధునిక యుగంలో ప్రాచీన కవీశ్వరులుగా వాసికెక్కిన ధీశాలి. అయినప్పటికీ వీరికి రావలసినంత కీర్తి లభింపక పోవడం శోచనీయం. 'పుణ్యైర్యశో లభ్యతే' అని కదా ఆర్యోక్తి!

—•••—

7. ప్రసిద్ధ ద్రావిడ భాషల్లో తద్భవాలు–ధ్వనిసూత్రాలు

—డాక్టర్ ఎల్. కె. మల్లేశ్వరరావు, M.A., Ph.D.,

ప్రపంచంలోని ప్రతిభాష కూడా మార్పులను పొందుతూ ఉంటుంది. భాష యొక్క పరిణామ స్వభావాన్ని అనుసరించి అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. వాటిలో అత్యంత ప్రధానమైనది ధ్వనిపరిణామం.

భాషలో ధ్వని పరిణామం కొన్ని సూత్రాలకులోబడి మాత్రమే జరుగుతుంది. ఈ సూత్రాలనే ధ్వనిసూత్రాలు అని అంటారు. ప్రసిద్ధ ద్రావిడభాషలయిన తెలుగు, కన్నడం, తమిళం, మలయాళ భాషలలోని సంస్కృత ప్రాకృతభవాలు ఏ యే ధ్వని సూత్రాలకు లోబడి ఏర్పడ్డాయో వివరించడమే ఈ వ్యాసం లక్ష్యం.

(1) 'స్వరభక్తి' (Anaptyxis) సంయుక్త హల్లులోని ధ్వనుల మధ్య హ్రస్వాచ్చు చేరితే దానిని స్వరభక్తి అంటారు.

సం	తె	క	త	మ
చంద్రికా	చందిరిక	—	—	—
	వెన్నెల			
దర్శన	దరుసెనము	దరుసణ	తరిచనమ్	—
ధర్మ	దరుమము	—	తరుమమ్	దరుమమ్

(2) 'మహాప్రాణత' > అల్పప్రాణత. మూలరూపంలో మహాప్రాణాక్షరాలు కల పదం ఎరవుతెచ్చుకొన్న భాషలో అల్పప్రాణాక్షరాలుగల పదంగా మారితే దానిని మహాప్రాణం అల్పప్రాణంగా మారటం అంటారు.

సం.	తె	క	త.	మ.
ఛాయా	చాయ	చాయ	చాయై	చాయమ్
మఠ	మటము	మట	మటమ్	మటమ్

సం	ప్రా	తె	క	త	మ
స్తంభ	ఖంబ	కంబము	కంబ	కంపమ్	కంపమ్
క్షార	ఖార	కారము	కార	కారమ్	కారమ్

(3) 'వర్ణసమీకరణము' సంయుక్తాక్షరంలో విభిన్నహల్లులు ఒకేరకమైన హల్లులుగా మారటాన్ని వర్ణ సమీకరణం అంటారు.

సం	తె	క	త.	మ.
ఉష్ట్రిక	—	—	ఒట్టకమ్	ఒట్టకమ్
పక్షిన్	పక్కి	—	—	పచ్చి
వృద్ధి	వడ్డి	బడ్డి	విరుత్తి	—

సం	ప్రా	తె
అక్షర	అక్ఖర	అక్కరము
అర్ధక	అద్ధగ	అడ్డిగ
క	త	మ
అక్కర	అక్కరమ్	అక్కరమ్
అడ్డికె	అట్టికై	అట్టిక.

(4) 'లోపదీర్ఘత' (Compensatory Lengthening) పదంలో

ఊనిత తక్కువగల అక్షరం లోపించినపుడు ఆ పదంలో హ్రస్వాక్షరం దీర్ఘంగా మారితే దానిని లోపదీర్ఘత అంటారు.

సం	తె	క.	త.	మ.
గేహస్థ	గేస్తు	గేస్తు	—	—
పషాణ	సాణము	సాణ	—	—

సం	ప్రా	తె	క.	త.	మ
నియమ	ణిఅమ	నీమము	నీమ	నీమమ్	—

(4) పృథక్కరణం (Dissimilation) రెండు విభిన్నమైన వర్ణాలు కలిసి సంయుక్తాక్షరంగా ఏర్పడితే దానిని పృథక్కరణం అంటారు.

సం	తె	క
అవాంతర	అవాంత్రము	అవాంత్ర

(5) 'వర్ణవ్యత్యయము' (Metathesis):

ఒకపదంలోని అక్షరాల క్రమం ఒక పద్ధతిలో ఉండవలసి ఉండగా ఉచ్చారణత్వర మొదలయిన వాటివల్ల క్రమం మారితే దానిని వర్ణవ్యత్యయం అంటారు.

సం.	ప్రా	తె	క	త	మ
భాగణ	భాగణ	—	—	బాణకమ్	బాణకమ్
వృషభ	వసభ	బసవడు	బసవ.		

(6) అనునాసికత : మూలపదంలో అనునాసిక ధ్వని లేకుండ ప్రతిదేయపదంలో అనునాసిక ధ్వని ఏర్పడితే దానిని అనునాసికత అంటారు.

సం	తె	క
భట	బంటు	బంట.

సం	ప్రా
గ్రామకూట	గామఊడ
గుగ్గుల	గుగ్గుల

త	మ
కవుంటన్	కవుంటన్
కుంకిలియమ్	కుంకిలియమ్

(7) అజాదిత్వం (Prothesis) : మూలపదంలో లేని పదం మొదటలేని అచ్చు ప్రతిదేయ పదంలో ఏర్పడితే దానిని అజాదిత్వం అంటారు.

సం	తె	క	త	మ
రథ	అరదము	అరద	ఇతరమ్	—

సం	ప్రా	తె	క	త	మ
రంగ	రంగ	అరంగు	అరగు	అరంకు	అరంగు

(8) 'వర్ణనాశం' (Syncope)

మూలభాషా పదంలోని వర్ణం ప్రతిదేయ పదంలో లోపిస్తే వర్ణనాశం అంటారు.

సం	తె	క
బృహస్పతివార	బేస్తవారము	బేస్తవార

సం	ప్రా	తె	క	త	మ.
కాహలా	కాహలఅ	కాళ	కాళె	కాళమ్	కాళమ్.

(9) శ్వాసత > నాదత. (Voiceless > Voiced) మూలపదంలోని శ్వాసవత్వర్ణం ప్రతిదేయ పదంలో నాదవత్వర్ణంగా మారితే దానిని శ్వాసతనాదతగా మారటం అంటారు.

సం	తె	క
తూది	దూది	దూది
జాతి	జాది	జాది

సం	ప్రా	తె	క
కురంటక	కురంటయ	గోరంట	గోరంట
కూటాగార	కూడాగార	గుడారము	గుడార.

8. వేమన కబీరుల భావసామ్యాలు

—శ్రీ ఎస్.వి. రాఘవేంద్రరావు, ఎం.ఏ., ఎం.ఫిల్., బి.యిడి.,

(గత సంచిక తరువాయి)

'మూరఖ్ సంగ్ న కీజియే, లోహా జలి
న తిరాయీ।
కదలీ సీప్ భుజంగ్ ముఖ్ ఏక్ బూంద్
తిహుఁ భాయీ॥'

మూర్ఖునితో స్నేహం చేయకూడదు. ఇనుము నీట్లో తేలదు. మూర్ఖుణ్ణి ఆశ్రయించి భవసాగరాన్ని దాటాలి అనుకోవడం లాంటిది. ఒకే బిందువు అరటి చెట్టును, ముత్యపు చిప్పను, పామును ఆశ్రయించి భిన్న పరిణామాల్ని పొందుతుంది. ఆ బిందువు క్రమంగా కర్పూరం, ముత్యం, విషంగా మారుతుంది. అందుచేత సత్సాంగత్యాన్నే కోరుకోవాలి.

'పతకమందు పొదుగు రత్నమాల పెంపు
బంగరందుఁ గూర్పఁ బరువు గనును
గాని యితర లోహమైన హీనము గాద.
విశ్వ...'

పతకంలో ఒప్పే రత్నాల సొగసు బంగారంలోనే చూడాలి. కాని యితర లోహాల్లో ఆ రత్నాల సొగసు రాణించదు. 'మణినా వలయం, వలయేన మణిః శోభతే' అన్నట్లు రత్నాలు పొదిగినందువల్ల బంగారానికి, బంగారాన్ని ఆశ్రయించినందువల్ల రత్నాలకు శోభవస్తుంది. కాబట్టి సత్సంగతినే కోరుకోవాలి.

మానవుని దుఃఖాలకు ఆశయేకారణం అని చెప్పి, ఆ ఆశను జయిస్తేనేగాని ముక్తి కాంతను పొందలేడు అంటున్నారు ఇద్దరూ.

'ఆశకన్న దుఃఖ మతిశయంబుగ లేదు —
చూపు నిలుపకున్న సుఖము లేదు
మనసునిల్పకున్న మరి ముక్తి లేదయా —
విశ్వదాభిరామ వినురవేమ.'

ఈ లోకంలో ఆశను మించిన దుఃఖం లేదు. భగవంతుని దృష్టి ప్రసరింపజేయకపోతే సుఖంలేదు. ఆయన మీద మనసు నిల్పకపోతే ముక్తి లేదు.

'కడిగి పట్టియాశ కడతేర నివ్వదు -
ఇడుములందు బెట్టి యీడ్చుగాని
పుడమి జనులభక్తి పొడమంగనియ్యదు -
విశ్వదాభిరామ వినురవేమ'

ఆశ మనిషికి ఆపదలు కలిగిస్తూ ఈడుస్తుందేగాని కడతేరనివ్వదు. ఆ ఆశ జనుల హృదయాల్లో భక్తిభావం కలుగనివ్వదు. 'ఉక్కుకంటి ఆశ ఊర్చుండ నివ్వదు.' 'మృత్తిక భాండమందు ముసరు నీఁగల భంగి' మనిషి ఆశను విడిచి పెట్టలేడు.

చేప "గాలమందుఁ జిక్కి కూలినట్లు, ఆశ బుట్టి మనుజుఁడారీతి చెడిపోవు" నన్నాడు వేమన్న.

'ఆసన్ మారే కా భయా ముఈ న మన్ కే ఆస్,
జ్యోం తేలీ కే బైల్ కో ఘర్ హీ కోస పచాస్॥'

తెలుకులవాని గానుగెద్దు ఇంట్లో ఉన్న గానుగ చుట్టూ తిరుగుతూ ప్రపంచం అంతా తిరుగుతున్నాను అని భ్రమ పడినట్లే, ఆశను జయించలేని మానవుడు ఆసనం వేసుకుని కూర్చుని భగవంతుని పొందుతానని భ్రమ పడతాడు. మానవుని మనసులోని ఆశ నశించే వరకూ ఎన్ని చిన్నెలు చేసినా భగవంతుని పొందలేడు అని భావం.

ప్రపంచం నశ్వరమైనా ఆశ చిరంజీవి అంటున్నాడు కబీరు.

'ఆశా జీవై జగ్ మరై లోగ్ మరై మర్ జాహిఁ,
ధన్ సంచై సోభీ మరై ఉబరై సో ధన్ ఖాహి॥'

ప్రపంచంలో అన్ని జీవాలూ చనిపోతున్నాయి. ఒక్క ఆశమాత్రమే జీవించి ఉంది. జనులందరూ మరణిస్తూనే ఉన్నారు. వారి మనస్సు పోతూ ఉంది. డబ్బు సంపాదించేవాడూ మరణిస్తున్నాడు. డబ్బు ఖర్చుపెట్టేవాడూ మరణిస్తున్నాడు. మానవుని ఆశ జీవితాంతం వెంటాడుతూనే ఉంటుందని ధ్వని గర్భితంగా చెప్పాడు కబీరు.

ఆశను విడిచిపెట్టినవాడే గొప్పవాడు. వాడే జగద్గురువు అంటున్నారు చూడండి.

'చదువులందు పాడి పొందవులందును
స్త్రీల - పెదవులందు రాజ్య పదవులందు
ఆశలుడిగినట్టి యయ్యలు ముక్తులు -
విశ్వదాభిరామ వినురవేమ'

ప్రపంచంలో ఆశ వదలిన యోగి జగద్గురు వౌతాడు. ఆశను విడువలేని వాడు జగద్గురుడైనా దాసు డౌతాడు అన్నాడు కబీరు.

'కబిరా జోగీ జగత్ గురు తజై జగత్ కీ ఆస్।
జో జగ్ కీ ఆసా కరై జగత్ గురూ వహ్ దాస్॥'

వేమన్న 'ఆశలుడిగినట్టి యయ్యలు ముక్తులు' అని విడిచిపెట్టాడు. కాని కబీరు ఆశ కల్గిన 'జగద్గురుడైనా దాసు డౌతాడు' అని ఘాటుగా చెప్పాడు.

సామ్యవాదంలో వేమన కబీరుల భావ సామ్యాన్ని గమనించండి.

'మాలవాని నేల మరి మరి నిందింప -
నొడల రక్తమాంస మొకటిగాదె
వానిలోన మెలగు వాని కులంబేది? -
విశ్వదాభిరామ వినురవేమ!'

మాలవాడని, అంటరాని వాడని సాటి మనిషిని పదే పదే ఎందుకు నిందిస్తారు? అతని రక్తమాంసాలు, మనరక్తమాంసాలు ఒకటేగదా! నీలో ఉన్న పరమాత్మ అతనిలో కూడా ఉన్నాడుకదా! అటువంటప్పుడు అతనిలో మెలిగే ఆ పరమాత్మ కులం ఏమిటి?

జీవాత్మ, పరమాత్మ ఒకటే అయినప్పుడు జీవాత్మను నిందిస్తే పరమాత్మను నిందించినట్టే అని పై విధంగా ధ్వని గర్భితంగా చెప్పాడు వేమన్న.

'ఏకై పాడ్ త్వచా మల మూత్రా,
రుధిర్ గుదా ఏక్ ముద్రా।
ఏక్ బిందుతే సృష్టి రచ్యోహై, కో
బ్రాహ్మణ్ కో శూద్రా॥'

బ్రహ్మ సృష్టించిన సమస్త మానవుల ఆకారం ఒకటే. ఎముకలూ, చర్మం, రక్త మాంసాదులు, మల మూత్రాదులు సమానమే అయినప్పుడు, ఒకడు బ్రాహ్మణుడనీ, ఒకడు శూద్రుడనీ ఈ తారతమ్యం దేనికి? అని నిలదీసి అడుగుతున్నాడు కబీరు.

జాతిగత ద్వేషాన్ని నిరసించి కులం కంటే గుణమే ప్రధానమని చెప్పారిద్దరూ.

'జాతి న పూఛో సాధుకీ పూఛ్ లీజియే జ్ఞాన్।
మోల్ కరో తల్వార్ కా పడే రహాన్ దో మ్యాన్॥'

సాధువు జాతిని గూర్చి ప్రశ్నించకు. నీకు కావలసింది జ్ఞానగుణం. దాన్ని అతని నుండి గ్రహించు. ఒఱను గూర్చి చింతించకు. కత్తి పదునుగూర్చి ఆలోచించు. సాధుపుంగవుని సన్నిధి చేరి అతని జాతిని గూర్చి ప్రశ్నించడం కల్పవృక్షాన్ని చేరి కాయ అడిగినట్లు వ్యర్థం.

'రామనామ పఠనరమణచే వాల్మీకి -
పరగ బోయడయ్యె బాపడయ్యె
కులము ఘనముకాదు గుణమే ఘనంబురా -
విశ్వదాభిరామ వినురవేమ!'

రామనామాన్ని జపించడంవల్ల బోయవాడైనా వాల్మీకి బ్రహ్మజ్ఞాన సంపన్నుడయ్యాడు. గుణమే ప్రధానం కాని కులం ప్రధానం కాదు.

'లోభివాని మీద వారిద్దరూ చెప్పిన భావసామ్యాలు గమనించండి.

'ధనము కూడఁబెట్టి ధర్మంబు సేయక
తాను దెప్పఁ దినక దాఁచులో భి

తేనె టీగ కూర్చి తెరువరి కియ్యదా? -
విశ్వదాభిరామ వినురవేమ!'

లోభివాడు తాను తినక, ధర్మం చేయక డబ్బు కూడబెట్టి పరులపాలు చేస్తాడు. తేనెటీగలు తేనెను సమకూర్చి బాటసారులపాలు చేయడం ఎంత సహజమో, లోభివాడు తాను కూడబెట్టిన ధనం పరులపాలు చేయడం అంత సహజం.

లోభివానిని తేనెటీగతో పోల్చడం ఎంత సహజంగా ఉంది.

ఆ లోభి తన అంత్యదశలో కొడుకులకు తాను దాచిన డబ్బు సంగతి తెలియ చెప్పకుండగానే తనువు చాలిస్తాడని పై భావంతోనే మరోచోట చెప్పారు చూడండి.

'తాను దినక నటుల ధర్మము సేయక -
కొడుకులకని ధనము కూడబెట్టి
తెలియ చెప్పలేక తిరిపోయిన వెనక -
పాముపరులనంటుంజూడు వేమ!'

కబీరు కూడ వేమన చెప్పిన భావాన్నే పలికచ్చాడు. ఎటొచ్చీ 'పరులపాలు' అనే మాటలకు బదులు 'చోరులపాలు' అని ప్రయోగించాడు కబీరు.

'బహుత్ జతన్ కరి కీజియె సబ్ ఫల్
జాయ్ నసాయ్।
కబిరా సంచయ్ సూమ్ ధన్ అంత్
చోర్ లైజాయ్॥'

నీవు ఎంత ప్రయత్నించినా, నీ ఫలితం అంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. నీవు ఎంతో కష్టపడి డబ్బు ప్రోగు చేస్తావు. కాని, చివరికి అది దొంగలపాలే అవుతుంది. అని లోభివాణ్ణి హెచ్చరిక చేస్తున్నాడు.

'శుభస్య శీఘ్రం' అన్నట్లు మంచిపనులు ఎంత త్వరగా చేస్తే అంత మంచిది. దాన ధర్మాలు, భక్తి కార్యాలు ముందరైనవి ఎన్నడూ వాయిదా వెయ్యొద్దు అంటున్నారు.

'దాన ధర్మములకు తగ రేపు నేనని -
కాలయము కేము కష్టజనుడు
తాను యేమి యౌనొ తన బ్రతుకేమౌనో -
మాయ దెలియలేడు మహిని వేమ!'

దానధర్మాది కార్యాల్ని రేపు, మాపు అని పదే పదే వాయిదాలు వేసి కాలాన్ని వృథా చేస్తుంటాడు మానవుడు. మాయలోబడి తాను, తన బ్రతుకు నశ్వరమని, బుద్బుద ప్రాయమని తెలుసుకో లేడు.

లోకాన్ని బాగా చదివిన కబీరు ఏమంటున్నాడో చూడండి.

'కాల్ కరైసో ఆజ్, ఆజ్ కరైసో అబ్।
పల్ మేఁ పరలయ్ హోయగీ బహురి
కరైగా కబ్॥'1

రేపు చెయ్యవలసిన పనిని నేడే చెయ్యి. నేడు చేయ్యవలసిన పనిని ఈ క్షణంలోనే చెయ్యి. ప్రళయం సంభవించి ప్రపంచం అంతా త్రుటిలో నాశనం అయిపోతే అప్పుడు ఎలా చెయ్యగలవు? అందుచేత చెయ్యాలనుకున్న ఏ కార్యాన్ని వాయిదా వెయ్యకు.

'కఫము మీఱి మఱియుఁ గనులు
మూతలుపడి
బుద్ధి తప్పి చాలఁ బుడమి మీఁద
వేళయందు నిన్ను వెదకుట
సాధ్యమా? ... విశ్వ ...'

వయసు మళ్ళిన పిమ్మట భక్తిలో పడదామని మానవుడు వయసులో ఉన్నపుడు విచ్చలవిడిగా సంచరిస్తూ జీవితాన్ని గడిపేస్తాడు. ముదిమి గదిసినప్పుడు మంచంపట్టి కఫం ఎగదన్ని, కనులుమూతపడి, మతిమతిలో లేనప్పుడు భగవంతుణ్ణి వెదకడం సాధ్యమా? 'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అని పెద్దలన్నారు. మృత్యువు ఎవరిని ఎప్పుడు ఏ విధంగా వరిస్తుందో చెప్పలేం. అందుచేత రేపే చనిపోతామా అన్నట్టు భగవద్భక్తిని సాధించాలన్నారు.

'అఛే దిన్ పాఛే గయే హరిసే కియా న
హేత్।
అబ్ పఛతాయే హోత్ క్యా చిడియా
చుగ్ గయీ ఖేత్॥'

భగవదారాధన చేయకుండా అమూల్యమైన సమయాన్ని వృథాగా గడిపేకానే అని మరణశయ్యమీద బాధపడటం 'గత జల సేతు బంధన'మే అవుతుంది. (పక్షులు పంటను తినిపోయాక పశ్చాత్తాప పడటమే అవుతుంది) ఈ విషయంలో వీరిద్దరి భావాలూ చక్కగా కలిశాయి

పేదరికం విషయంలో వీరి అభిప్రాయాలు చూడండి_

పేదవాని బాధ పెనుభూతమైయుండు - చూడలేని బాధచూడవశమె, అని వేమన్న పేదవాని బాధ పెద్దభూతమని సానుభూతి చూపించి డబ్బులేని వాణ్ణి చచ్చినవాణ్ణిగా ఎంచుతుందిలోకం అంటున్నాడు.

'పేదరికమంత దోసం - బేదో యీ
జగతిలోన నీశ్వరుడెఱుగుం
బేదను బోషగను వాఁడది - కాదను కవ
మనుచు జూచు గదరా వేమ!'

పేదరికాన్ని మించిన పాపం ఈ లోకంలోలేదు అన్నాడు వేమన్న. కబీరు దాసుకూడా పేదవారంటే సానుభూతిని ప్రకటించాడు.

'దీన్ లఖే ముఖ్ సబన్ కో దీనహిఁ
లఖైన కోయ్।
భలీ విచారీ దీనతా నరహుదేవతా
హోయ్॥'

---

1. 'అజరామరవత్ ప్రాజ్ఞః ధర్మ
మర్థంచ సాధయేత్।
గృహీత ఇవ కేశేషు మృత్యునా, ధర్మ
మాచరేత్॥'

అని సూక్తి.

దీనుడు అందరి ముఖాలూ చూస్తూ ఉంటాడు. కాని, ఆ దీనుని ముఖాన్ని ఎవ్వరూ చూడరు. పాపం! దీనత్వం చాలాగొప్పది. ఎందుకల్లనంటే ఆదీనత్వం వల్ల నరుడు దేవత్వాన్ని పొందుతాడు. ఆ దీనుని ముఖం వంక ఎవ్వరూ చూడరు అనేదానికి 'పాపం!' అని నిట్టూర్చి దీనత్వం యొక్క గొప్పతనాన్ని చెప్పడం కబీరుదాసు కవితాపాటవానికి నిదర్శనం.

పై విధంగా సానుభూతిని ప్రకటించడమే కాదు, ఆ పేదవారికి సహచరుడుగా ఉంటానన్నాడు కబీరు.

'దీన్ గరీబీ బందగీ సాధన్ సోం
ఆధీన్ ।
తాకే సంగ్ మైఁ యోం రహూఁ జ్యోం
పానీ సంగ్ మీన్ ॥'

పేదవాని పేదరికం, నమ్రతా, సాధసాధీనాలు. జలసాహచర్యంలో మీనం ఉన్నట్లే, ఆ పేదవాని సాహచర్యంలో నేనూ ఉంటాను. నీటిని విడిచిపెట్టి చేప మనజాలదు. అలాగే పేదవాణ్ణి, పేదరికాన్ని విడిచిపెట్టి మనలేను. అంటే పేదరికం, నమ్రత ఎన్నడూ విడిచిపెట్టవద్దని కబీరు ఉపదేశం.

అలా అనడం ఆయనకే తగింది. ఎందుకంటే తన కుటుంబ పోషణకు, సాధు సజ్జనుల సమారాధనకు సరిపడే ధనమే ఆశించిన సంతృప్తి పరుడు కబీరు.[1] అంత కంటే ఎక్కువ సంపద కలిగితే భగవంతుణ్ణి మరిచిపోతానేమో అని జాగ్రత్త పడిన మహాజ్ఞాని కబీరు

ఇద్దరూ పరనింద మహాపాపం అన్నారు.

'నిందక్ ఏకహు మతి మిలై
పాపీ మిలై హజార్ ॥
ఇక్ నిందక్ కే సీస్ పర్
కోటి పాప్ కా భార్ ॥'

వేలకొలది పాపుల్ని నీవు కలిసినా ఫరవాలేదుగాని, పరుల్ని నిందించేవాణ్ణి ఒక్కణ్ణికూడా కలుసుకోకు. ఎందుకంటే ఆ నిందకుని తలమీద కోటి పాపాల భారం ఉంటుంది.

'పరుడుఁ దిట్టినంత పాపకర్మంబబ్బు
విడువదెన్నటికి విశ్వమందు
నరుల పరుడు గాడు పరమాత్మ
యౌనయా! విశ్వదాభిరామ వినురవేమ!'

పరదూషణ మహాపాతకం. అది పట్టి కుదుపుతుంది. 'పరుడు పరుడు కాడు పరమాత్మ స్వరూపమే' అని చెప్పి ఆత్మ పరమాత్మ ఒక్కటే అనే అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నాడు. అవకాశం చిక్కినప్పుడల్లా ఈ అద్వైతవాదాన్ని ప్రకటించి జనుల మనస్సుల్లో నాటడానికి పదేపదే ప్రయత్నించాడు వేమన్న.

పరుల్ని దూషించే వారికి నరకం ప్రాప్తిస్తుందని ఇద్దరూ ఒక్క చోటచేరి కూడబలుక్కుని చెప్పినట్టుగా చెప్పారు చూడండి.

'దోకో నింద్లై సాఫ్ కుఁ
సంకట్ ఆవై సోయ్ ।
నరక్ మాహిఁ జామేఁ మరై
ముక్తి న కబహుహోయ్ ॥'

సర్వథా సాధుజనుల్ని నిందించే వారికి సంకటాలే సంప్రాప్తిస్తాయి. అలాంటి వారు శాశ్వతంగా నరకంలోనే మ్రగ్గిపోతారు. వారికి మోక్షం ఎన్నడూ రాదు.

'దోసరాశి బుట్టి దోషంబు తెలియక
దూషణములు సేయు దుష్టజనులు
నరక కూపమందు నాటి యుండెదరయా
విశ్వదాభిరామ వినురవేమ!

తాము దోషాలు చేస్తూ, తమ దోషాల్ని తెలుసుకోకుండా పరుల్ని దూషించే పాపాత్ములు నరక కూపంలో నాటుకుని శాశ్వతంగా ఉండిపోతారు. 'నాటి' అనేపదాన్ని ప్రయోగించి నరకకూపంలో స్థిరంగా ఉండిపోతారని కబీరుదాసు చెప్పినట్లు మాత్రప్రసక్తి తీసుకురాకుండా పరిశేషన్యాయాన్ని పాటించికొమన్నాడు వేమన్న.

'తప్పులెన్నువారు తండోపతండంబు
లుర్విజనుల కెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పు లెఱుగరు
విశ్వదాభిరామ వినురవేమ!'

ఇతరుల తప్పులు ఎత్తిచూపేవారు కోకొల్లలు. తప్పులు చేయటం మానవ స్వభావం. ఇతరుల తప్పులెన్నేవారు తమ తప్పులు తెలుసుకోలేరు.

తమకు గలుగు తప్పు లట్లుండగా
నొరుల నేరమెంచు నోగపురుషుడు
చక్కిలంబు చూచి జంతికేరిన యట్లు
విశ్వదాభిరామ వినురవేమ.'

తక్కువవాడెప్పుడూ తప్పులే వెదుకుతూ ఉంటాడు. తన కంటిలోని దూలాన్ని కానలేడుకాని, ఎదుటివాని కంటిలోని నలుసును ఎత్తిచూపుతూ ఉంటాడు దుష్టుడు.

'దోష్ పరాయా దేఖికరి
చలే హసంత్ హసంత్ ।
అపనే యాద్ న ఆవయీఁ
జాకే ఆది న అంత్ ॥

జనులు పరులదోషాల్ని చూచి పరిహసిస్తారు. అద్యంతాలు లేని అపరిమితమైన తమ దోషాలు గుర్తునరావు. తమ దోషాల్ని తాము గమనించగలిగినప్పుడు ఇతరుల దోషాలు కనబడవు.

పరనింద ప్రమాద భూయిష్ఠం అంటున్నారు ఇద్దరూ.

---

1. 'సాయీఁ ఇతనా దీజియే జామేఁ
కుటుంబ్ సమాయ్ ।
మైఁ భీ భూఖా న రహూఁ సాధు న
భూఖా జాయ్ ॥'

'తినకా కబహు న నింగిరెయె
జో పావన్ తర్ హోయ్।
క బహూ ఉడి అంఖిన్ పరై
పీర్ ఘనేరీహోయ్॥'

నీ పాదాల క్రిందపడ్డ గడ్డిపరకను కూడా నీవు నిందించకు. ఎప్పుడైనా అది ఎగిరి నీ కళ్ళల్లో పడితే నీకు బాధకలిగే ప్రమాదం ఉంది. అందుచేత ఎంతటి అల్పుణ్ణైనా నీవు నిందించకు.

'చంద్రునంతవాడు శాపంబుచేతను
కళలహీన మండ గలిగె గదర
పుడమి జనులకెల్ల బుద్ధులట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ!'

చంద్రుడంతటివాడు పరనిందచేయటం వల్ల శాపానికి గురై కళావిహీనుడయ్యాడు. ఇక భూలోకవాసుల సంగతి చెప్పాలా? 'పుడమి జనులకెల్ల బుద్ధు లట్లుండురా!' అని అర్థాంతరన్యాసాన్ని ప్రయోగించి మానవుల పరనిందా స్వభావాన్ని తేటతెల్లం చేశాడు.

మగవాడనే మిడత ఆడది అనే అగ్నిలో పడి మాడి మసై పోతున్నాడు. విషయవాంఛలనే క్షణికమైన మెఱుపులకు ఆశపడి, కోటిప్రభలతో ప్రకాశించే శాశ్వతమైన పరబ్రహ్మ స్వరూపాన్ని పొందలేక పోతున్నాడు. అని వీ.ద్దరి భావన.

'దీపక్ సుందర్ దేఖికై జరి జరి మరై పతంగ్।
బడీ లహర్ జో విషయ్ కే జరత్ న మోడై అంగ్॥'

దీపసౌందర్యానికి ఆకర్షింపబడి మిడుత మాడి మసైపోతుంది. మంట నుండి తన శరీరాన్ని ప్రక్కకు మరలించలేనంత గాఢమైన విషయ వాంఛలో మునిగి పోతుంది. అలాగే స్త్రీ వ్యామోహంలో అంధుడై. వాడు తన నాశనాన్ని తానే కొని తెచ్చుకుంటాడు.

'కూటికి నెడకాసి కూర్చున్న మనుజుడు-
వెలదుల గనుగొన్న వెతలఁబొక్కు-
చెలగి యగ్ని జూచు శలభంబు చాడ్పున-
విశ్వదాభిరామ వినురవేమ!'

కూటికి గతిలేని వానికైనా అగ్నిని చూచే మిడతవలెనే నారిని చూస్తే నోరూరుతుంది. కూటికి గతిలేని వాడైనా విషయవాంఛలకు ఉవ్విళ్ళూరుతాడన్నప్పుడు ఇక కలవాని సంగతి చెప్పాలా? అని ధ్వని. 'అడుదాని జూడ వర్థంబు జూడగ- బ్రహ్మకైన పుట్టు రిమ్మ తెగులు' అన్నాడు.

'కామిణి కాలీ నాగిణీ తీన్యూలోక మంఝారి।
రామ్ సనేహీ ఊబరే విషయీ ఖాద్యేఝారి॥'

ముల్లోకాల్లోనూ కామిని కాల నాగినిలాగ విషపూరితమైంది. విషయ వాసనా సక్తులైన జీవాల్ని కాటు వేసింది. కేవలం హరిభక్తి పరాయణులు మాత్రమే ఆ నారీ ప్రభావం నుంచి తప్పించుకో గలిగారు.

'కోడె త్రాచు పెట్టె కోమలి తలపోయు-
పెట్టెలోన సొమ్ము పెట్టె వేసి
పెరికి తియ్యగ బోతె పెద్దత్రాచయి లేచె-
విశ్వదాభిరామ వినురవేమ!'

ఆడుది కోడెత్రాచు పెట్టెలాంటిది. పెట్టెలో నగలు పెట్టి తిరిగి తియ్యటానికి ప్రయత్నిస్తే పెద్దత్రాచుపామై లేచింది. అంటే విషయ వాంఛలలో పడిన మానవుడు వాటిని తప్పించుకొని బయట పడలేడు. అని వేమన్న భావం.

వికటనారి యొక్క కాటుకు గురైన వానికి గుండెకోతే మిగుల్తుంది. అని కబీరు అంటున్నాడు.

'సాంప్ బీఛి కో మంత్ర్ హై మాహుర్ ఝూరే జాత్।
వికట నారి పాలే పరీ కాటి కరేజా ఖాత్॥'

పాము, తేలు, ఇత్యాది విషజంతువుల విషానికి విరుగుళ్ళు, మంత్ర తంత్రాదులు ఉన్నాయి. కాని, వికట స్వభావం గల స్త్రీ సాహచర్యం పొందినవాడు ఆమెను అదుపు చేయలేడు సరిగదా దుర్భరమైన గుండెకోతకు గురౌతాడు. అత్యంత దుఃఖాన్ని అనుభవిస్తాడు.

వేమన, కబీరులు - రహస్యవాదం:-
వేమన కబీరుల కవిత్వంలో రహస్యవాదం ఉన్నదా లేదా? అనే విషయానికి ముందు రహస్య వాదం అంటే ఏమిటో తెలుసుకుందాం.

ఆచార్య మున్షీ రామ్‌జీ శర్మగారు రహస్యవాదాన్ని ఇలా నిర్వచించారు - 'సాహిత్యక ధారణలు, మాన్యతలను అనుసరించి అవ్యక్తము, సర్వవ్యాపకము అయిన పరబ్రహ్మ స్వరూపం తోపరిచయం పొందడానికి సాధనచేసే, మనః ప్రవృత్తియొక్క ప్రకాశమే రహస్యవాదం. ఈ ప్రవృత్తి మనస్సంబంధమైన గుణం. ఈ గుణం కావ్యాల్లోనే ప్రకటింపబడుతుంది. ఈ సాధన ఏ భావ సాధనా సోపానాల్లో అగ్రేసర భాసమానం అవుతుందో, అది ఒక ఉచ్చకోటికి చెందిన మానసికస్థితి అవుతుంది. ఈ స్థితి సాధారణ జనులకు రహస్యమే అవుతుంది.1

ఈ రహస్య వాదాన్నే 'మర్మకవిత్వం' అని కూడా అనటంకద్దు. సామాన్యజనానీకానికి ఇది సులభగ్రాహ్యంకాదు......

---

1. కబీర్ ఔర్ జాయసీ కాయ్యాల్యాం కన్' పురుషోత్తమ్ చంద్రవాజపేయీ, పుట. 85

(సశేషము)

నన్నయభట్టారకుని
భారత సూక్తిరత్నములు

అనుపమ నియమాన్వితులై
యనూన దక్షిణలఁ గ్రతు
సహస్రంబులు సే
సిన వారికంటె నక్రో
ధనుఁడ కరం బధికుఁ డండ్రు
తత్త్వవిధిజ్ఞుల్.
ఆది 3-146

సాటిలేని నియమములు పూని గొప్ప దక్షిణ లొసఁగి వేలకొలది యజ్ఞములు చేసినవారికంటె క్రోధము లేనివాఁడే ఘనుఁ డని తత్త్వవేత్తలు పలుకుదురు.

అలిగిన నలుగక యెగ్గులు
పలికిన మఱి విననియట్లు
ప్రతివచనంబుల్
పలుకక బన్నము వడి యెడఁ
దలఁపక యున్నతఁడ చూవె
ధర్మజ్ఞుఁ డిలన్.
ఆది 8-147

ఇతరులు తనపైఁ గోపించినను తిరిగి వారిపైఁ గోపింపక, ఇతరులు తన్ను నిందించినను మాటలు విననియట్లు బదులు పలుకక, ఇతరులవలన నవమానము పొందియు మనసున దానిని స్మరింపక యుండు వాఁడే ప్రపంచమున ధర్మజ్ఞుఁ డనఁ బడును.

తనయుండు తల్లిదండ్రులు
పనిచినపని సేయఁ డేని పలు
కెడలోఁ జే
కొనఁ డేని వాఁడు తనయుం
డనఁబడునే పితృధనమున
కర్హుం డగునే.
ఆది 3-199

తలిదండ్రులు చెప్పినపని చేయనివాఁడును, వారి మాట హృదయ పూర్వకముగా స్వీకరింపనివాఁడును నగు కుమారుఁడు కుమారుఁ డనఁబడఁడు. వాఁడు పితృధనమును పొందుట కర్హుఁడు గాఁడు.

సంకలనం :

కీ॥ శే॥ విద్వాన్
బులుసు సీతారామశాస్త్రి

ఎఱుక గలవారి చరితలు
గఱచుచు సజ్జనులగోష్ఠిఁ
గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగిన దానిని
మఱవ కనుష్ఠించునది సమంజస
బుద్ధిన్.
ఆది 8-203

వివేకము గలవారి నడవడికలను నేర్చుకొనవలయును. తఱచు సజ్జనులతో సంభాషణ జరపుచు ధర్మము గ్రహింపవలయును గ్రహించిన ధర్మమును సద్బుద్ధితో ఆచరింప వలయును.

ఇచ్చునది ధనము పాత్రున
కచ్చుగ నొరు వేడకుండునది
యభిముఖులై
వచ్చిన యాశార్థుల వృథ
పుచ్చక చేయునది సర్వభూతప్రీతిన్.
ఆది 8-204

పాత్రత గలవానికిఁ దగు విధమున ధన మీయవలయును. ఇతరుల నేమియు నిమ్మని యడుగరాదు. ఎదురుగా నాశతో వచ్చిన యాచకుల కోరిక వ్యర్థపుచ్చరాదు. సర్వప్రాణులకుఁ బ్రీతి కలిగింపవలయును.

మనమునకుఁ బ్రియంబును హిత
మును దథ్యమును నమోఘము
మధురం
బును బరిమితమును నగు పలు
కొనరఁగఁ బలుకునది ధర్మ
యుతముగ సభలన్.
ఆది 8-205

సభలయందు మాటాడునపుడు మనసున కింపైనదియు, మేలు కూర్చునదియు, సత్యమైనదియు, వ్యర్థము గానిదియు, మధురమైనదియునగు మాట చక్కఁగా ధర్మయుక్తముగాఁ బలుకవలయును.

—...—

Editor, Printer and Publisher B. Ravikanth, Printed at B. V. & Co. Press, TyagarajaNagar, Rajahmundry - 1.